ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -279 పేజీలు - 08 వెల - 06/- శుక్రవారం 10 జనవరి 2025



# ఎందుకింత నిర్లక్ష్యం ?

## కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు

ఘటనపై ఆరా.. క్షతగాత్రులకు పరామర్శ
బాధ్యత సక్రమంగా నెరవేర్చరా? : చంద్రబాబు
డిఎస్పీ రమణకుమార్...
గోశాల డైరెక్టర్ హరనాథ్‌రెడ్డిలపై వేటు
ఎస్పీ సుబ్బరాయుడు, జేఈవో గౌతమి,
సీఎస్‌వో శ్రీధర్‌ల బదిలీ

2లో



# ఇది ప్రభుత్వం చేసిన తప్పు...

- ఒక్కొక్కరికి రూ.50 లక్షలు ఇవ్వండి: జగన్ డిమాండ్
- స్విమ్స్ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన జగన్
- ఈ ఘటనకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత తీసుకోవాలని డిమాండ్



తిరుపతి:
తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల పంపిణీ కేంద్రాల వద్ద నిన్న రాత్రి జరిగిన తొక్కిసలాటలో గాయపడిన వారిని వైసీపీ అధినేత జగన్ పరామర్శించారు. తొక్కిసలాట ఘటనలో గాయపడిన వారికి తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. జగన్ స్విమ్స్ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులతో మాట్లాడారు. ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. చికిత్స తీరుతెన్నులపై ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఇది ప్రభుత్వం చేసిన తప్పు అని, ప్రభుత్వ తప్పిదం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని విమర్శించారు. ఈ ఘటనకు ప్రభుత్వం పూర్తిగా బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇప్పుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు ప్రభుత్వం కారణంగానే గాయాలపాలయ్యారు కాబట్టి, వారందరికీ ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలని అన్నారు. వారు కోలుకున్నాక ఇంటికి పంపించేటప్పుడు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు ఇచ్చి పంపించాలని జగన్ పేర్కొన్నారు.




2లో

# 'రైతు గుర్తింపు ఐడీ' తప్పనిసరి

గుర్తింపు ఐడీ పొందిన రైతుల పేర్లు మాత్రమే
పీఎం కిసాన్ సమ్మాన్ స్కీమ్‌లో నమోదు
కీలక నిర్ణయం తీసుకున్న కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ
10 రాష్ట్రాల్లో అమలవుతున్న నూతన విధానం

# మృతుల కుటుంబాలకు 25 లక్షల పరిహారం

**తొక్కిసలాట ఘటనపై మంత్రుల విచారం**
**ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శలు**

తిరుపతి,జనవరి 09 (రిపబ్లిక్ న్యూస్):
తిరుపతి తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర మంత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైకుంఠ ఏకాదశికి ముందు ఇలాంటి ఘటన దురదృష్టకరమని మంత్రులు అన్నారు. తిరుపతి తొక్కిసలాటలో మృతిచెందిన వారికి ఏపీ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తామని మంత్రి వెల్లడించారు. తిరుపతి ఘటనలో మృతి చెందిన వారి కుటుంబసభ్యులను రుయా ఆస్పత్రి వద్ద రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, పార్థసారథి, ఆనం రామనారాయణ రెడ్డి పరామర్శించారు. అనంతరం స్విమ్స్



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రులు పరామర్శించారు. ఆపై మంత్రులు మీడియాతో మాట్లాడుతూ.. బాధితులకు ప్రభుత్వం అండంగా ఉంటుందని మంత్రులు భరోసా ఇచ్చారు. ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వనున్నట్లు మంత్రి అనగాని తెలిపారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. తిరుపతి ఘటనలో కుట్ర కోణం ఉందా? అనే కోణంలోనూ పరిశీలిస్తున్నామని అన్నారు. మిగతాది 2లో...




2లో

# అధికారులను తిట్టి చంద్రబాబు సాధించిందేముంది? : అంబటి రాంబాబు

చంద్రబాబు వైఫల్యం వల్లే ఆరుగురు ప్రాణాలు కోల్పోయారన్న అంబటి
టీటీడీ ఈవో, జేఈవోలకు టీడీపీకి సేవ చేయడమే ముఖ్యమని విమర్శ
పవన్ ఇంతవరకు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్న

# జగన్ యూకే వెళ్లేందుకు కోర్టు అనుమతి



అమరావతిజనవరి 09 (రిపబ్లిక్ న్యూస్):
వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ విదేశాలకు వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతిచ్చింది. ఈనెల 11 నుంచి 30వ తేదీ వరకు జగన్ యూకేలో పర్యటించనున్నారు. అక్రమాస్తుల కేసులో నిందితుడిగా ఉన్న జగన్ విదేశాలకు వెళ్లడానికి సీబీఐ కోర్టు అనుమతి తీసుకోవాలని గతంలో నాంపల్లి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. గత ఏడాది మే 16వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ మధ్యలో లండన్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ దేశాల్లో ఆయన పర్యటించి వచ్చారు. అనంతరం తన కుమార్తె పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 3 నుంచి 25వ తేదీ వరకు యూకే వెళ్లేందుకు సీబీఐ అనుమతి కోరగా కోర్టు అభ్యంతరం వ్యక్తం చేయడంతో తన పర్యటనను వాయిదా వేసుకున్నారు. తాజాగా మూడోసారి సీబీఐకి అనుమతిని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కుటుంబసమేతంగా విదేశాలకు వెళ్లేందుకు న్యాయస్థానం అంగీకారం వ్యక్తం చేసింది.

# అధికారులు చేసిన తప్పులకు మేం తిట్లు తింటున్నాం

## : తిరుపతిలో పవన్ కళ్యాణ్

తిరుపతి వచ్చి ఘటన స్థలిని పరిశీలించిన పవన్
అధికారుల తీరుపై ఆగ్రహం



2లో

# ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్

## ముగ్గురు నక్సల్స్ హతం

సుక్మా, బీజాపూర్ జిల్లాల అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు
ఉదయం మొదలైన ఎన్‌కౌంటర్
ఇంకా కొనసాగుతోందని అధికారుల వెల్లడి



2లో

# ఎందుకింత నిర్లక్ష్యం ?





తిరుపతి,జనవరి 09 (రిపబ్లిక్ న్యూస్):

తిరుపతి తొక్కిసలాట ఘటనకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనపై తితిదే పరిపాలన భవనంలో సీఎం చంద్రబాబు సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడారు. 'డీఎస్పీ రమణ కుమార్ బాధ్యత లేకుండా పనిచేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన రమణ కుమార్, గోశాల డైరెక్టర్ హరనాథ్‌రెడ్డిని సస్పెండ్ చేశాం. ఎస్పీ సుబ్బరాయుడు, జేఈవో గౌతమి, సీఎస్‌వో శ్రీధర్‌ను తక్షణమే బదిలీ చేస్తున్నాం. ఘటనపై న్యాయ విచారణ జరిపిస్తాం అని ప్రకటించారు. తితిదే ద్వారా మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తాం. మృతుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం ఇస్తాం. తిమ్మక్క, ఈశ్వరమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. వారికి రూ.5 లక్షల చొప్పున సాయం చేస్తాం. గాయపడిన 33 మందికి ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున పరిహారం అందిస్తాం. బాధలో ఉన్నప్పటికీ స్వామివారి దర్శనం చేసుకోవాలనే సంకల్పం వారిలో ఉంది. 35 మందికి శుక్రవారం వైకుంఠ ద్వార దర్శనం చేయిస్తాం' అని చంద్రబాబు తెలిపారు. ఇకపోతే తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి టోకెన్ల జారీ కౌంటర్ల వద్ద జరిగిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది.. ఈ ఘటనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జీర్ణించుకోలేకపోతున్నారు.. ఘటనపై ఆరా తీసినప్పటి నుంచి సమీక్ష సమావేశం వరకు అధికారులపై తీవ్రస్థాయిలో మండిపడుతూనే ఉన్నారు.. టోకెన్ల కోసం వచ్చి తొక్కిసలాటలో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం.. ఇంకా కొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతుండగా.. బాధితులను పరామర్శించిన సీఎం చంద్రబాబు.. ఆ తర్వాత టీటీడీ పరిపాలన భవనంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. తొక్కిసలాట ఘటనతో పాటు రేపటి వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై కూడా చర్చించినట్టుగా తెలుస్తుండగా.. ఈ సమావేశంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అడిషనల్ ఈవో వెంకన్న చౌదరీ, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరులు, ఎస్పీ సుబ్బారాయుడు, మంత్రులు సత్యకూమార్, నిమ్మల, ఇతర అధికారులు పాల్గొన్నారు.. తొక్కిసలాట సహా జరిగిన ఘటనలపై 40 నిమిషాలకుపైగా చర్చించారు..

అయితే, టీటీడీ ఉన్నాధికారుల తీరుపై చంద్రబాబు నాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు .. సమీక్షలో టీటీడీ ఈవోపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.. అజాగ్రత్తగా ఉండడం వల్లే ఇంతటి దుర్ఘటన జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు.. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)ని ప్రక్షాళన చేస్తానన్న నమ్మకంతోనే ప్రజలు మాకు ఓట్లు వేశారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయబోమన్నారు.. అసలు దర్శన టోకన్ల కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఎందుకు పెట్టలేదు..? అని సమావేశంలో నిలదీశారు.. మరోసారి ఇలాంటి ఘటనలు జరిగితే ఏ మాత్రం సహించేది లేదని వార్నింగ్ ఇచ్చారు.

# ఇవి ప్రభుత్వ హత్యలే
## తొక్కిసలాట మరణాలపై రోజా విచారం

తిరుపతి,జనవరి 09 (రిపబ్లిక్ న్యూస్):

తిరుమల చరిత్రలో ఎప్పుడూ జరగని ఘోరం జరిగిందని మాజీ మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. ఈ ఘటన కు కారణమెవరో కనుక్కోకుండా నీతి మాలిన రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. అధికారులను, టీటీడీ బోర్డును ఎవరు పెట్టారని ప్రశ్నించారు.. భక్తులకు సర్వీస్ చేయాలన్న ఉద్దేశ్యం ఎవరికి లేదన్నారు.. అధికారులు చంద్రబాబు దగ్గర భజన చేస్తూ తిరుగుతూ భక్తులను గాలికి వదిలేశారని విమర్శించారు.. గత ఏడాది వైసీపీ హయాంలో ఎలా చేశామో అందరూ చూశారన్నారు.



తిరుపతిలో ఆమె నేడు మీడియాతో మాట్లాడుతూ, "భక్తులకు కనీస సదుపాయాలు లేవు.. ఘటనకు నిర్లక్ష్యం కారణం కాదు.. ప్రభుత్వం చేసిన హత్యలు.. తెలంగాణలో చూసాం.. ఓ ఘటనలో మహిళ చనిపోతే అల్లు అర్జున్ పై కేసు పెట్టారు.. ఈ ఘటనలో చంద్రబాబు నుంచి క్రింది స్థాయి అధికారులు బాధ్యత వహించాలి.. ఘటనను ప్రమాదవశాత్తూ జరిగిన ఘటనలా కేసులు నమోదు చేశారు.. విజయవాడ హైందవ శంఖారావంలో చెప్పారు.. హిందువులను కాపాడాలని చెప్పారు.. ఇప్పుడు ఆ పీఠాధిపతులు ఏమయ్యారు.. తిరుమల లడ్డుపై బీజేపీ, టీడీపీ నేతలు ఎన్ని మాట్లాడారో అందరూ చూశారు.. మీరు చేస్తే కరెక్టు.. మరొకరు చేస్తే తప్పు అన్నట్లు చేస్తున్నారు.. ప్రధాని మోడీకి ఒకటే విజ్ఞాపన చేస్తున్నా.. బాధ్యులను కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేశారు..

"సనాతన యోధుడు ఈ ఘటనకు ఏ ప్రాయశ్చిత్తం చేస్తారు.. చంద్రబాబుతో రాజీనామా చేయిస్తారా.. మీరు చేస్తారా..? అంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను ప్రశ్నించారు రోజా.. హెూం మంత్రి కేవలం ఇతరులను తిట్టడానికి తప్ప లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయటానికి పనికి రావటం లేదన్నారు .. తొక్కిసలాటకు కారణమైన బాధ్యుతలపై క్రిమినల్ కేసులుపెట్టి లోపలేయాలని కోరారు. చంద్రబాబు పబ్లిసిటీ పిచ్చి వల్ల గోదావరి పుష్కరాల్లో 29 మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ఘటనకు నిర్లక్ష్యం కారణం కాదని, ప్రభుత్వం చేసిన హత్యలంటూ ఫైర్ అయ్యారు. చంద్రబాబు వైఫల్యం, అసమర్ధత వల్లే ఇంతమంది చనిపోయారు. అని మాజీ మంత్రి రోజా వ్యాఖ్యానించారు.

# ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ



భువనేశ్వర్,,జనవరి 09 (రిపబ్లిక్ న్యూస్): విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించింది. భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈ రైలును వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్ఆర్ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్ చేశారు. ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలుదేరింది. మూడు వారాల జర్నీ ఉంటుంది. దేశంలోని పలు సంప్రదాయ, మతపరమైన ప్రదేశాలను ఆ రైలు చుట్టివస్తుంది. ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్‌ను.. ప్రత్యేక టూరిస్టు రైలును రూపొందించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్ట్‌ను డెవలప్ చేశారు. 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం చేయవచ్చు. తమ చారిత్రాత్మక మూలాలను టచ్ చేసే రీతిలో ఈ రైలు రూట్‌ను క్రియేట్ చేశారు. ఢిల్లీ నుంచి బయలుదేరిన రైలు.. ఆ తర్వాత అయోధ్య చేరుకుంటుంది. అక్కడ నుంచి పాట్నా, గయా, వారణాసి, మహాబలిపురం, రామేశ్వరం, మధురై, కొచ్చి, గోవా, ఎక్తా నగర్(కేవడియా), అజ్మీర్, పుష్కర్, ఆగ్రా పట్టణాలను ఆ రైలు చుట్టువస్తుంది. ఈ రైలులో 156 మంది ప్రయాణికుల ట్రావెల్ చేసే అవకాశం ఉంటుంది. విదేశాంగ శాఖ, భారతీయ రైల్వే, ఐఆర్సీటీసీ కలిసి .. ప్రవాసీ రైలును స్టార్ట్ చేశారు. వివిధ దేశాల్లోని భారతీయ ఎంబసీల నుంచి ఈ రైలు ప్రయాణికుల కోసం దరఖాస్తు చేశారు. తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ రైలులో ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నారు. విదేశాంగ శాఖ ప్రకారం.. రైలు టూరుకు చెందిన అన్ని ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఆయా దేశాల నుంచి ఇండియాకు వచ్చే ప్రవాసీల రిటర్న్ విమాన ఖర్చులో 90 శాతం కూడా ప్రభుత్వమే పెట్టుకోనున్నది. ప్రయాణికులు కేవలం 10 శాతం ఛార్జీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ రైలులో టూర్ చేసే వారికి 4స్టార్ హెూటల్ అకామిడేషన్ ఇవ్వనున్నారు. రైలు ఆవిష్కరణ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఓ ట్వీట్ చేశారు.

# మోహన్‌బాబుకు సుప్రీంలో ఊరట
## బెయిల్ విచారణ ముగిసేవరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశం



హైదరాబాద్,జనవరి 09 (రిపబ్లిక్ న్యూస్)::సినీనటుడు, దర్శక, నిర్మాత మంచు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ముందస్తు బెయిల్ పై విచారణ జరుగుతోందని, ఆ విచారణ ముగిసేంతవరకు మోహన్‌బాబును అరెస్ట్ చేయవద్దని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. జర్నలిస్టుపై దాడి కేసులో మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు నమోదైంది. ఈ కేసుపై ముందస్తు బెయిల్ మంజూరుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. దీంతో ఆయన ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై గురువారం జస్టిస్ సుధాంశు ధులియా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో మోహన్‌బాబు ముందస్తు బెయిల్‌పై విచారణ పూర్తయ్యే వరకు ఆయనను అరెస్టు చేయవద్దంటూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. మోహన్ బాబు బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. జర్నలిస్ట్ పై దాడి కేసులో ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వడానికి తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ మెహన్ బాబు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. తన వయసు 78 ఏళ్లని, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నానని అందుచేత తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో సుప్రీం కోర్టు నుంచి తనకు సానుకూల తీర్పు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆయన అనుకున్నట్టుగానే గురువారం విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఈ మేరకు తీర్పు ఇచ్చింది.

# మృతుల కుటుంబాలకు 25 లక్షల పరిహారం

(మొదటి పేజి తరువాయి)

బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అలాగే బాధ్యతారాహిత్యంగా పనిచేసిన వారిపై చర్యలు తప్పవని హోంమంత్రి అనిత హెచ్చరించారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి అయిన అనంతరం సొంతూర్లకు పంపుతామని, అలాగే గాయపడిన వారికి మెరుగైన చికిత్సకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. కాగా.. వైకుంఠ ఏకాదశి సందర్భంగా సాధారణ భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు ఏర్పాటు చేసిన టోకెన్ కేంద్రాల వద్ద తొక్కిసలాట తీవ్ర విషాదాన్ని నింపింది. తొక్కిసలాటలో ఊపిరాడక అనేక మంది అల్లాడిపోయారు. ఈ ఘటనలో ఆరుగురు మృత్యువాత పడగా.. చాలా మంది గాయపడ్డారు. క్షతగాత్రులు ప్రస్తుతం రుయా, స్విమ్స్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మరోవైపు మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి అవడంతో.. వారి వారి స్వగ్రామాలకు ప్రత్యేక అంబులెన్స్‌లో పోలీసులు తరలించారు. అలాగే తొక్కిసలాటపై తిరుపతి పోలీసులకు తహసీల్దార్ ఫిర్యాదు చేశారు. బైరాగిపట్టడి రామానాయుడు స్కూల్ దగ్గర జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కోరారు.

# అధికారులను తిట్టి చంద్రబాబు సాధించిందేముంది?: అంబటి రాంబాబు

అమరావతిజనవరి 09 (రిపబ్లిక్ న్యూస్):

ముఖ్యమంత్రి చంద్రబాబు వైఫల్యం వల్లే తిరుపతి ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. అధికారులను తిట్టి తన పనైపోయిందని చంద్రబాబు భావిస్తున్నారని... అధికారులపై కోపం చూపించి ఆయన సాధించింది ఏముందని ప్రశ్నించారు. నిర్లక్ష్యం ఇదే విధంగా కొనసాగితే భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు సంభవిస్తాయని అన్నారు. పవిత్రమైన ఏడు కొండలను రాజకీయాలకు దూరంగా ఉంచాలని అంబటి చెప్పారు. తిరుమల చరిత్రలో ఎన్నడూ లేని ఘోర ప్రమాదం ఇదని అన్నారు. టీటీడీ ఈవో, జేఈవోలే ఈ ప్రమాదానికి కారణమని... వారికి టీటీడీకి సేవ చేయాలన్న దృక్పథం కన్నా టీడీపీకి సేవ చేయాలనే తపన ఎక్కువని చెప్పారు. గతంలో జగన్ తిరుమలకు వస్తానంటే పెద్దపెద్ద బోర్డులు పెట్టారని మండిపడ్డారు. సనాతన ధర్మాన్ని కాపాడే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇంతవరకు ఏం మాట్లాడలేదని సెటైర్లు వేశారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు, గాయపడిన వారికి రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటేనే మృతుల ఆత్మలు శాంతిస్తాయని చెప్పారు.

# 'రైతు గుర్తింపు ఐడీ' తప్పనిసరి

అమరావతిజనవరి 09 (రిపబ్లిక్ న్యూస్):

'పీఎం కిసాన్ సమ్మాన్' పథకం కింద దేశవ్యాప్తంగా రైతన్నలకు కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం అందజేస్తున్న విషయం తెలిసిందే. ఇకపై ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే నూతన లబ్ధిదారులు 'రైతు గుర్తింపు ఐడీ'ని పొందడం తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రైతు గుర్తింపు ఐడీ పొందిన లబ్ధిదారుల పేర్లను మాత్రమే స్కీమ్‌లో నమోదు చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ నిర్ణయించింది.

పీఎం కిసాన్ సమ్మాన్ పథకానికి నెలకు సగటున 2 లక్షల దరఖాస్తులు వస్తున్న నేపథ్యంలో కేంద్రం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. రైతు గుర్తింపు ఐడీ ఉంటే దరఖాస్తు చేసుకున్న రైతుకు సొంత భూమి ఉందా? లేదా? అనేది తెలుస్తుందని, పథకానికి దరఖాస్తు చేసుకోవడం కూడా సులభంగా మారిపోతుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కోసం 'ఫార్మర్స్ రిజిస్ట్రీ'లో పేరు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, దరఖాస్తు ఫామ్‌లో రైతు గుర్తింపు ఐడీని ఇవ్వాల్సి ఉంటుందని ఓ ఉన్నతాధికారి పేర్కొన్నారు. కొత్త లబ్ధిదారులకు తప్పనిసరి అయిన ఈ విధానం ఇప్పటికే 10 రాష్ట్రాల్లో 2025 జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చిందని తెలిపారు. మిగతా రాష్ట్రాల్లో కూడా తప్పనిసరి చేస్తూ సమాచారం ఇచ్చామని పేర్కొన్నారు.నిజమైన రైతుల గుర్తింపు, మరిన్ని రైతు సంక్షేమ పథకాలను వర్తింపజేసేందుకు గుర్తింపు ఐడీ చాలా ముఖ్యమని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. కాగా, రైతు గుర్తింపు కార్డుపై రైతు పేరుతో పాటు భూమి ఎవరిది? ఆ భూమిలో పండిస్తున్న పంట ఏమిటి? రైతు పొందుతున్న సంక్షేమ పథకాల వివరాలు ఉంటాయి.

# అధికారులు చేసిన తప్పులకు మేం తిట్లు తింటున్నాం
## : తిరుపతిలో పవన్ కల్యాణ్

తిరుపతి,జనవరి 09 (రిపబ్లిక్ న్యూస్):

తిరుపతిలోని బైరాగిపట్టెడ, విష్ణునివాసం వద్ద వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల పంపిణీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అధికారులు చేసిన తప్పులకు తాము తిట్లు తినాల్సి వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తులు చేసిన తప్పులు ప్రభుత్వాలపై పడుతున్నాయని... తిరుపతి తొక్కిసలాట ఘటనకు టీటీడీ ఈవో, టీటీడీ అదనపు ఈవో, ఘటన స్థలి వద్ద ఉన్న పోలీసులు బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. ఘటన స్థలం వద్ద టీటీడీ సిబ్బంది ఉన్నారు, పోలీసులు ఉన్నారు... అంతమంది ఉండి కూడా ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం కలచివేస్తోందని అన్నారు. టీటీడీ ఇకనైనా వీఐపీల గురించి కాకుండా, సామాన్య భక్తులపై దృష్టి పెట్టాలని పవన్ కల్యాణ్ హితవు పలికారు. మృతుల కుటుంబాల వద్దకు వెళ్లి టీటీడీ సభ్యులు క్షమాపణలు చెప్పాలని అన్నారు. ఏదేమైనా గానీ, తిరుపతిలో తప్పు జరిగిందని, అందుకు గాను మృతుల కుటుంబాలకు, గాయపడినవారికి, శ్రీవారి భక్తులకు, హైందవ ధర్మాన్ని నమ్మిన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణలు చెబుతోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఇవాళ పవన్ కల్యాణ్ తిరుపతిలో తొక్కిసలాట జరిగిన పద్మావతి పార్కును పరిశీలించారు. స్విమ్స్ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కాగా, ఈ ఘటనపై పలు అనుమానాలు కూడా కలుగుతున్నాయని, పోలీసుల్లో ఎవరైనా కావాలనే ఇలా చేశారా? అని సందేహంగా ఉందని అన్నారు. పోలీసుల అలసత్వంపై ముఖ్యమంత్రికి, రాష్ట్ర డీజీపీకి వివరిస్తానని తెలిపారు. తిరుపతిలో భారీ ఎత్తున వచ్చిన భక్తులను నియంత్రించే విధానం సరిగాలేదని, తొక్కిసలాట వంటి ఘటనలు జరిగినప్పుడు సహాయక చర్యలు ఎలా చేపట్టాలన్న దానికి కూడా సరైన ప్రణాళిక లేదని పవన్ విమర్శించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్
## ముగ్గురు నక్సల్స్ హతం

ఛత్తీస్‌గఢ్,: ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. సుక్మా జిల్లాలో బీజాపూర్ సరిహద్దు వద్ద భద్రతా బలగాలు, నక్సలైట్ల కు మధ్య గురువారం ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. భద్రతా సిబ్బంది గురువారం ఉదయం సుక్మా-బీజాపూర్ సరిహద్దులోని అటవీప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో అక్కడ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు నక్సలైట్లు హతమయ్యారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు సుక్మా ఎస్పీ కిరణ్ చావన్ తెలిపారు. కాగా, మూడు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడిన విషయం తెలిసిందే. జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులకు పేలుళ్లకు పాల్పడ్డారు. బీజాపూర్ జిల్లా భేద్రే కుట్రు రహదారిలో ఐఈడీ పేలుళ్లకు మావోయిస్టులు పాల్పడ్డారు. ఐఈడీ పేలిన సమయంలో పోలీసుల వాహనంలో 15 మంది డీఆర్‌జీ జవాన్లు ఉన్నారు. ఈ దుశ్చర్యలో 8 మంది జవాన్లతో పాటు డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి.

# టిటిడి నిర్లక్ష్యానికి పరాకాష్ట !

తిరుపతిలో దారుణం జరిగింది. వైకుంఠ ఏకాదశి దర్శన టిక్కెట్ల కోసం వచ్చిన ఆరుగురు భక్తులను టిటిడి నిర్లక్ష్యం ఏకంగా వైకుంఠం చేర్చారు. వేలకోట్ల ఆదాయం..వందల్లో ఉద్యోగులు..వేలమంది పోలీసులు.. ఇంతమంది ఉన్నా కనీసం టోకెన్లు సక్రమంగా అందించడం కూడా రాని దౌర్భాగ్యం కనిపించింది. మొన్నటికి మొన్న పుష్ప సినిమా సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్‌లో ఓ మహిళ మృత చెందింది. ఆమె కుమారుడు చావుబతుకుల్లో ఆస్పత్రి బెడ్‌పై పోరాడుతున్నాడు. గతంలో ఆలయాల్లో కూడా తొక్కిసలాట ఘటలను చూశాం. ఇవన్నీ గుణపాఠాలు. ఇలాంటివి చూసినప్పుడు ఎలా ఉండకూడదో నేర్చుకోవాలి. తిరుమల లాంటి ప్రదేశాల్లో మరీ అవసరం. కానీ అలా జరగడం లేదు. సాధారణ రోజుల్లో తొక్కిసలాటలే..పర్వదినాల్లో కూడా అలాగే జరిగితే ఎలా అన్నది ఆలోచన చేయాలి. అయితే వైకుంఠ ద్వార దర్శనం కోసం ముందే టిక్కెట్లు అమ్మడం లేదా, టోకెటన్లు ఇవ్వడం అన్న దౌర్భాగ్యం ఏమిటో అర్థం కాదు. ఇంతగా ప్రచారం చేసి భక్తులను రప్పించి, సరిగా ఏర్పాట్లు చేయకుండా తొక్కిసలాటకు కారణమైన టిటిడి అధికారుల నిర్లక్ష్యం ఏ మాత్రం క్షంతవ్యం కాదు. పోలీసుల ప్రేక్షక పాత్ర ఇక్కడ స్పష్టంగా కనిపించింది. ఇప్పుడు కూడా అదే కనిపించింది. టిటిడి ఛైర్మన్, ఇవో, అదనపు ఇవో ఇలా అనేకమంది నెలరోజుల ముందునుంచే అనేక రకాలుగా సమిక్షలు చేశారు. అట్టహాసం ప్రకటించారు. కానీ జరగాల్సిన నష్టం జరిగింది. వైకుంఠ ఏకాదశి సర్వదర్శన టోకెన్ల జారీలో తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం దారుణమైన ఘటనగానే భావించాలి. టోకెన్ల జారీకి తిరుపతిలోని తొమ్మిది ప్రాంతాల్లో 90 కౌంటర్లు ఏర్పాటు చేయగా... బైరాగిప్టటెడ వద్ద ఈ దారుణం జరిగింది.



దైవదర్శనం కోసం వచ్చే భక్తులు రెండు రోజులముందే టోకెన్లు పొందాలని నిబంధన పెట్టడమే దారుణం. అలా కాకుండా తిరుమలలో క్యూలైన్లలో వచ్చిన వారికే దర్శనం కల్పించివుంటే ఈ దారుణం జరిగివుండేది కాదు. తిరుపతిలో టోకెటనలు పొందాలనడమే దారుణం. క్యూలైన్లో ఉన్న భక్తులను ఒక్కసారిగి విడిచిపెట్టడంతో తోపులాట జరిగిందని, ఒకరినినొకరు తోసుకుంటూ పోవడంతో ఈ ఘటన జరిగిందని అక్కడ ఉన్నవారు చెబుతున్నారు. సరిగా భద్రత లేదని 3, 4గురు పోలీసులు ఉన్నారని.. తొక్కిసలాట జరిగినప్పుడు 20 మంది వరకు వచ్చారని తెలిపారు. నాలుగు లైన్లలో ఉన్నవారిని ఒక్కసారి వదలడంతో ఈ సమస్య వచ్చిందని అంటున్నారు. ప్రతి ఏడాది తాము వైకుంఠ ఏకాదశికి తిరుమల వస్తామని, ఇలా జరగడం ఇది మొదటిసారని భక్తులు తెలిపారు. నిజానికి ఆన్‌లైన్‌లో టిక్కెట్లు జారీ చేసినా, లేకుంటే దర్శనం కోసం నేరుగా వచ్చిన వారికి మాత్రమే టోకెన్లు జారీ చేసినా ఈ దుర్ఘటన జరిగివుండేది కాదు. కానీ అలా కాకుండ రెండ్రోజుల ముందే భక్తులు వచ్చేలా చేసి, క్యూలైన్ల వద్ద పడిగాపులు కాచేలా చేయడం ఎంతవరకు సమంజసమో టిటిడి పెద్దలు చెప్పాలి. శ్రీవారిమీద భక్తితో వేలకోట్లు టిటిడికి భక్తులు చెల్లిస్తున్నా విఐపిల సేవలు తరిస్తున్నారు. వారికే దర్శనం విషయంలో పెద్దపీట వేస్తున్నారు. కొండపైనే ఏర్పాట్లు చేసి, టోకెన్లు ఇచ్చి ఉంటే ఈ తొక్కిసలాట జరిగేదికాదు. తిరుపతిలో టిక్కెట్లు ఇవ్వడంతో భక్తుల సంఖ్య పెరిగిందని దానికి తగ్గట్టుగా పోలీసు భద్రత లేదని అరథం అవుతోంది. భక్తులను క్యూలో ఒక్కసారిగి విడిచిపెట్టకూడదని.. ఒక్కొక్క క్యూలైన్ విడిచిపెడితే తొక్కిసలాట జరిగేది కాదని కూటా అంటున్నారు. ఒకటో కంపార్టుమెంట్ నుంచి వదిలితే బాగుండేదని, అలా కాకుండా 4, 5 క్యూలైన్లు విడిచిపెట్టారని దీంతో అంతా ఒకేసారి రావడంతో తోపులాట జరిగిందని భక్తులు తెలిపారు. ఒక్కసారిగా గేట్ తీసినప్పుడు భక్తులంతా తోసుకుని వచ్చారని.. తెలిపారు. పురుషులు కూడా మహిళలు, పిల్లలు ఉన్నారని చూసుకోవడం లేదని తోసుకుంటూ

వచ్చారని అర్థం అవుతోంది. నిజానికి శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తుల విషయంలో ఆదినుంచీ టిటిడిది నిర్లక్ష్యమే. వేలమంది వస్తుంటే అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయకుండా..విఐపిలను ప్రసన్నం చేసుకునే పనిలో ఉంటున్నారు. గురువారం అర్ధరాత్రి నుంచి తిరుమలలో వైకుంఠ ద్వారాలు తెరుచుకోనున్నాయి. దీని కోసం టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసిందని చెబుతోంది. తిరుపతిలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో గురువారం తెల్లవారుజామున 5 గంటల నుంచి టోకెన్లను జారీ చేయాలని టీటీడీ యంత్రాంగం తొలుత నిర్ణయించింది. అయితే... బుధవారం మధ్యాహ్నం నుంచే కేంద్రాల వద్దకు భారీగా భక్తులు తరలి రావడం మొదలైంది. రాత్రి 8 గంటలకు ఒత్తిడి మరింత పెరిగింది. క్యూలైన్లలోకి రాత్రి 9 గంటల నుంచి భక్తులను పంపించడం మొదలుపెట్టారు. దీంతో కేంద్రాల వెలుపల నిరీక్షిస్తున్న భక్తులు క్యూలైన్లలో ప్రవేశించడానికి ప్రయత్నించే క్రమంలో తొక్కిసలాటలు జరిగాయి. మరీ ముఖ్యంగా... బైరాగిప్టటెడ, విష్ణు నివాసం, ఇందిరా మైదానం కేంద్రాల వద్ద తొక్కిసలాటలు జరిగాయి. ఈ ఘటనలో ఆరుగురు భక్తులు మృతిచెందగా.. పలువురు గాయపడ్డరు. వారిని రుయా ఆస్పత్రికి తరలించారు. నిజానికి ఇక్కడ భక్తులను అదుపు చేయడానికి అవసరమైన ఏర్పాట్లు కానీ, తగిన పోలీసు సిబ్బంది కానీ లేదని అర్థం అవుతోం. వైకుంఠద్వార దర్శనం టోకెన్ల కోసం పెద్ద సంఖ్యలో భక్తులొస్తారని తెలిసీ.. అందుకు తగ్గట్లు ఎందుకు ఏర్పాట్లు చేయలేదని స్పష్టంగా తెలుస్తోంది. విధుల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత లేకుండా టిటిడి అధికారులు వ్యవహరించారు. ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అందరిపైనా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇకపోతే సాధారణ రోజుల్లో కూడా తిరుమలలో కంపార్టుమెంట్లలో కూచోబెట్టడం, ఒక్కసారిగా వదలడం, తోపులాట జరిగేలా చేస్తున్నారు. తిన్నగా భక్తులు స్వామిని దర్శించుకునే పరిస్థితి లేదు. తిరుమల విధానాల్లో సంస్కరణలు రావాలి. నేరుగా వచ్చే భక్తులు దర్శనం చేసుకునే వెసలుబాటు ఉండాలి. ఆన్‌లైన్‌తో పాటు, ఆఫ్‌లైన్ విధానం బలపడాలి. శ్రీవాణి టిక్కెట్లు పొందిన భక్తులను కూడా క్యూలో తోసేస్తున్నారు. వారు టిక్కుట్లు పొందాక సరైన వసతి కల్పించడం లేదు. వసతి కోసంమరోచోటికి పరుగెత్తాలి. అక్కడ రాజముద్ర వేసుకున్నాక మరోచోటికి పరుగెత్తాలి. ఇలాంటి గందరగోళం లేకుండా సింగిల్ విండో విధానంలో దర్శనం, వసతి టిక్కెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. అలాగే తాజా దుర్ఘటన నేపథ్యంలో తిరుమలలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి.

# ఏసీబీ విచారణకు హాజరైన కేటీఆర్

**ఫార్ములా-ఈ కారు రేసు ఒక్క రూపాయి అవినీతి జరగలేదు**

**రేవంత్‌రెడ్డి హామీలపై నిరంతరం నిలదీస్తాం : కేటీఆర్**



హైదరాబాద్,,జనవరి 09 (రిపబ్లిక్ న్యూస్): ఫార్ములా-ఈ కారు రేసు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. మాజీ ఏఏజీ, న్యాయవాది రామచంద్రరావుతో కలిసి కేటీఆర్ ఏసీబీ ఆఫీస్‌కు వెళ్లారు. అంతకుముందు నందినగర్‌లోని తన నివాసంలో లీగల్ టీమ్‌తో చర్చించారు. అందేవిధంగా ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. కాగా, కేటీఆర్ ఏసీబీ విచారణకు వెళ్తుండటంతో పార్టీ శ్రేణులు, నాయకులు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ బిడ్డగా, తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఒక కార్యకర్తగా, కేసీఆర్ సైనికుడిగా స్వచ్ఛమైన మనసుతో, నిర్మలమైన హృదయంతో మరోసారి చెబుతున్నా.. తెలంగాణ ప్రతిష్ట పెంచడానికి, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయం చేయడానికి, హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలపడానికి రాష్ట్ర మంత్రిగా ఎన్నో ప్రయాత్నాలు చేశానన్నారు. అవి ఫలించి హైదరాబాద్, తెలంగాణ భారత దేశంలోనే ఒక ప్రధానమైన నగరంగా ప్రపంచ దృష్టిని ఆకర్షించే స్థాయికి తీసుకొచ్చేలా పనిచేశాం. తొమ్మిదిన్నర పదేండ్ల తమ ప్రభుత్వంలో మా బావమర్దులకు రూ.11 వందల 37 కోట్ల కాంట్రాక్టులు ఇచ్చే దౌర్భాగ్యపు పని చేయలేదని తెలిపారు. మంత్రిగా నేను మంత్రిమండలిలో కూర్చుని నా కొడుకు కంపెనీలకు కాంట్రాక్టులు ఇచుకోలేదని పేర్కొన్నారు. కాంట్రాక్టులు ఇచ్చి ప్రతిఫలంగా ల్యాండ్‌క్రూజర్ కొనుక్కోలేదు. ఆ పనులు రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు చేశారన్నారు. ఆ చావు తెలివితేటలు, అవినీతి తెలివితేటలు వాళ్లకే ఉన్నాయని పేర్కొన్నారు. నేను రూ.55 లక్షతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి పోయి దొరికిపోయిన దొంగను కూడా కాదని తెలిపారు. నేను నిఖార్సయిన తెలంగాణ బిడ్డఅని తేల్చిచెప్పారు. ఏ పనిచేసినా తెలంగాణ కోసం, హైదరాబాద్ ప్రతిష్టను పెంచడానికి చేశానని తెలిపారు. అరపైసా అవినీతి చేయలేదని, చేయబోను అని అన్నారు. కొంత మంది అర్థమై కానివాళ్లు, తెలిసీ తెలియని వాళ్లు, ఏదో కొంత బురదజల్లి తాత్కాలికంగా మీడియా మేనేజ్‌మెంట్ ద్వారా రాజకీయ పబ్బం గడుపుకోవాలనుకునే కాంగ్రెస్ వాళ్లకు చెప్పేదొకటే.. నిజం నిలకడమీద తెలుస్తుందన్నారు. మీరు ఇవ్వాళ జల్లే బురద నన్నుగానీ, మా పార్టీని కానీ ఎట్టి పరిస్థితుల్లో మాదృష్టిని మరల్చలేదన్నారు. మేము మాట్లాడుతూనే ఉంటాం. కొట్లాడుతూనే ఉంటాం. గత ఏడాది కాలంగా విద్యుత్ చార్జీలు పెంచొద్దని కొట్లాడింది బీఆర్ఎస్. లగచర్లలో రైతులను జైల్లో పెడితే అడ్డుకున్నది బీఆర్ఎస్. హైడ్రా పేరుతో ఇండ్లు కూలగొడితే అడ్డుకున్నది బీఆర్ఎస్. ఆరు గ్యారంటీలను అమలు చేయకపోతే అడుగడుగునా నిలదీసింది కేసీఆర్ బృందం. మా దృష్టిని మేం మరల్చం. నామీద కేసుపెట్టి నన్నేదో చేసి దానివల్ల మా పార్టీ క్యాడర్‌ను, నాయకత్వాన్ని నువ్వు దారి మళ్లింపు, దృష్టి మళ్లింపు దిశగా ప్రయత్నం చేస్తానని అనుకుంటున్నవ్ రేవంత్ రెడ్డి. అది నీవల్ల కాదు. ముమ్మాటికీ నువ్విచ్చిన 420 హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటాం. ఇదే కాదు ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొంటాం. న్యాయస్థానాలపై, ఈ దేశంలోని చట్టాల మీద, భారత రాజ్యాంగంపై మాకు సంపూర్ణ గౌరవం, విశ్వాసం ఉన్నది. నువ్వు ఏ ప్రశ్నలన్నా అడుగు సమాధానం మావద్ద ఉంది. ఎందుకంటే మేం నిజాయితీగా ఉన్నాం. నీలాగా లుచ్చా పనులు చేయలేదు, తుచ్ఛపు పనులు చేయలేదు. చేయబోము. నికార్సయిన తెలంగాణ బిడ్డగా.. కేసీఆర్ రక్తం పంచుకుని పుట్టిన కొడుకుగా చెబుతున్నా.. తెలంగాణ కోసం అవసరమైతే చస్తాను తప్ప ఇలాంటి లుచ్చాల ముందు తల వంచను. తప్పకుండా కొట్లాడుతూనే ఉంటా. పోరాడుతూనే ఉండా. తెలంగాణ జయించేదాకా, కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి తెలంగాణ బయటకు వచ్చేదాకా కొట్లాడుతూనే ఉంటా'నని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఇస్రో స్పేడెక్స్ మిషన్‌లో వ్యోమనౌకల అనుసంధాన ప్రక్రియ మళ్లీ వాయిదా



న్యూఢిల్లీ,జనవరి 09 (రిపబ్లిక్ న్యూస్):: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టిన స్పేడెక్స్ మిషన్‌లో వ్యోమనౌకల అనుసంధాన ప్రక్రియ మళ్లీ వాయిదాపడింది. ఇస్రో ఇటీవల రీషెడ్యూల్ చేసిన ప్రణాళిక ప్రకారం.. ఈ ప్రక్రియ ఇవాళ ఉదయం 8 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. అయితే ఉపగ్రహాల మధ్య దూరం ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండటంతో అనుసంధాన ప్రక్రియను మరోసారి వాయిదా వేసినట్లు ఇస్రో ప్రకటించింది. ఇస్రో రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 500 నుంచి 225 మీటర్లకు తగ్గించేందుకు ఓ ప్రయోగం నిర్వహించింది. అయినా రెండు శాటిలైట్స్ మధ్య దూరం ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండటంతో మరోసారి స్పేడెక్స్ డాకింగ్‌ను వాయిదా వేసింది. ఈ విషయాన్ని ఇస్రో తన సోషల్ మీడియా ప్లాట్?ఫామ్ ఎక్స్ ద్వారా వెల్లడించింది. ప్రస్తుతం రెండు ఉపగ్రహాలు సురక్షితంగా ఉన్నాయని తెలిపింది. అయితే ఈ డాకింగ్?ప్రక్రియ రీషెడ్యూల్ తేదీని మాత్రం ప్రకటించలేదు. మొదట స్పేడెక్స్ మిషన్‌లో డాకింగ్ ప్రక్రియను జనవరి 7న నిర్వహించేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే మిషన్‌లో కొన్ని సాంకేతిక అవరోధాలు తలెత్తడంతో జనవరి 9వ తేదీకి రీషెడ్యూల్ చేసింది. ఇవాళ కూడా డాకింగ్ సాధ్యపడకపోవడంతో మరోసారి రీషెడ్యూల్ చేయాల్సి వచ్చింది. కాగా ఇస్రో 2024 డిసెంబర్ 30న రాత్రి 10:00:15 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) ప్రయోగాన్ని చేపట్టింది.

# మల్లన్న క్షేత్రంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు



శ్రీశైలం: ప్రతినిధి జనవరి 0 9 (రిపబ్లిక్ న్యూస్) ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాక్షేత్రంలో ఈనెల 11 నుంచి 17వ తేది వరకు సంక్రాంతి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు.. ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మహాశివరాత్రి, సంక్రాంతి పర్వదినాల్లో రెండు సార్లు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిత్యం స్వామిఅమ్మవార్లకు విశేష పూజలు, మండపారాధనలు, పంచావరణార్చనలు, రుద్రహోమం, చండీహోమం, నిత్య హవనాలు నిర్వహిస్తారన్నారు. 11వ తేదీ ఉదయం 8.45 గంటలకు స్వామివారి యాగశాల ప్రవేశం చేసి, ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. ఆ రోజు సాయంత్రం 5.30 గంటలకు అంకురారోపణ, అగ్నిప్రతిష్ఠాపన నిర్వహిస్తారు. ముక్కోటి దేవతలను సకల సృష్టిని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ రాత్రి 7 గంటలకు ధ్వజారోహణ, ధ్వజపటావిష్కరణ చేపడతారు. బ్రహ్మోత్సవాల రెండో రోజు 12వ తేదీన స్వామిఅమ్మవార్లకు వాహనసేవలు నిర్వహిస్తారు. 14వ తేదీన పార్వతీ సమేత మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవ కల్యాణం అత్యంత వైభవంగా చేపట్టనున్నారు. 16న ఉదయం యాగ పూర్ణాహుతి, కలశోద్వాసన, త్రిశూలస్నానం, సాయంత్రం సదస్యం, నాగవల్లి, ధ్వజావరోహణ నిర్వహిస్తారన్నారు. బ్రహ్మోత్సవాల చివరి రోజైన 17న రాత్రి పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంతసేవలతో ఉత్సవాలకు ముగింపు పలుకుతారు.

**కొన్ని ఆర్జిత సేవలు నిలుపుదల**

సంక్రాంతి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని 11 నుంచి 17వ తేదీ వరకు ప్రత్యక్ష, పరోక్ష సేవలైన ఆర్జిత రుద్రహోమం, చండీహోమం, మృత్యుంజయహోమం, గణపతిహోమం(పరోక్ష), సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం, శ్రీస్వామిఅమ్మవార్ల కల్యాణం, ఉదయాస్తమానసేవ, ప్రాతఃకాలసేవ, ప్రదోషకాలసేవలు నిలుపుదల చేస్తున్నట్లు ఈవో ఎం.శ్రీనివాసరావు తెలిపారు.

# ఢిల్లీ ఎన్నికల్లో ఒక్కస్థానం నుంచే పోటీ చేస్తున్నా : కేజ్రీవాల్



న్యూఢిల్లీ,జనవరి 09 (రిపబ్లిక్ న్యూస్): దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయాలు వేడెక్కాయి. మరో నెల రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో.. అధికార, విపక్ష పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ రెండు స్థానాల నుంచి పోటీ చేస్తున్నారంటూ బీజేపీ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. న్యూ ఢిల్లీతోపాటు మరో స్థానం నుంచి కేజ్రీ పోటీ చేయబోతున్నారంటూ బీజేపీ నేతలు పేర్కొంటున్నారు. ఈ ఆరోపణలపై కేజ్రీవాల్ తాజాగా స్పందించారు. బీజేపీ నేతల ఆరోపణలను ఖండించారు. తాను కేవలం ఒక్క స్థానం నుంచే పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా, న్యూ ఢిల్లీ స్థానం నుంచి కేజ్రీ వరుసగా నాలుగోసారి పోటీకి సిద్ధమయ్యారు. ఈ స్థానం నుంచి కేజ్రీవాల్‌పై బీజేపీ తరపున మాజీ ఎంపీ పర్వేశ్ వర్మ, కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ పోటీ చేస్తున్నారు. మరోవైపు 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు 67, 62 స్థానాలతో ఆప్ క్లీన్ స్వీప్ చేసింది. హ్యాట్రిక్ విక్టరీతో మూడోసారి అధికారంలోకి రావాలని ఆ పార్టీ భావిస్తున్నది. 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనున్నది. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

# దేవస్థానం చరిత్రలోనే తొలి విషాద ఘటన

## :జనతా ఫౌండేషన్ అధినేత కొత్తూరు సత్యం



కర్నూల్ ప్రతినిధి జనవరి 0 9 (రిపబ్లిక్ న్యూస్): తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలోనే తొలి విషాద ఘటన అని జనతా ఫౌండేషన్ అధినేత కొత్తూరు సత్యనారాయణ గుప్తా తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టిడిడి చరిత్రను మస్కబార్చే విధంగా ఈ ఘటన జరిగిందని , దీని వెనుక విద్రోహ చర్య ఉందా అన్న అనుమానాలు కూడా ఉన్నాయని ఆయన తెలిపారు. వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి టోకెన్ల జారీ కేంద్రం వద్ద తోగిసలాట జరగడం బాధాకర విషయం అని, ముందస్తు చర్యలు జాగ్రత్తలు తీసుకోకపోవడం భక్తుల రాకను గుర్తించి కూడా జాగ్రత్తగా ఉండకపోవడం సరికాదన్నారు. రాష్ట్రంలో అభివృద్ధికి సహకరించాల్సిన పలువురు నాయకులు డైవర్షన్ పాలిటిక్స్ కు దిగుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సి సి ఫుటేజ్ ల ద్వారా వాస్తవాలు వెలుగులోకి అవకాశం ఉంటుందన్నారు. బైరాగి పట్టెడ కేంద్రం వద్ద మరింత దారుణంగా ఉన్నట్లుగా అనిపిస్తుందని, ఈ తోకిసలాటలో భక్తులు ఊపిరాడక ఇబ్బంది పడ్డారని పలువురు మహిళలు నరకం చూశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వైకుంఠ ద్వారం దర్శన టోకెన్ జారీ సమయంలో భక్తులు గాయపడ్డారే తప్ప మరణాలు మాత్రం చోటు చేసుకోలేదు అన్నారు. ఒకేసారి గేట్లను తెరవడంతో భక్తులు భారీగా పరుగులు పెట్టారని ఈ సమయంలో తొక్కిసులాట చోటు చేసుకున్నట్లుగా అనిపిస్తుంది అన్నారు. భక్తులను అదుపు చేసే సమయంలో పోలీసులు చేతిలో ఉన్న లాఠీలకు అని చెప్పినట్లుగా ఉందని కొంతమంది భద్రతా సిబ్బంది వ్యవహరించిన తీరు భక్తులపై కఠినంగా ప్రవర్తిస్తున్నట్లుగా అనిపించింది అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# పతకాలు సాధిస్తే నజరానా అందజేస్తా

### - రాష్ట్ర డ్రాగన్ బోట్ సంఘం అధ్యక్షుడు న్యాయవాది శ్రీధర్ రెడ్డి




**కర్నూల్ ప్రతినిధి జనవరి 09 (రిపబ్లిక్ న్యూస్):** ఈనెల 11 నుంచి 12 వరకు శ్రీకాకుళం జిల్లా పలాసలో జరగబోయే 41వ రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలలో కర్నూలు జిల్లా క్రీడాకారులు పాల్గొని విజేతలుగా తిరిగి రావాలని రాష్ట్ర డ్రాగన్ బోట్ సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా టెన్నికాయిట్ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులను ఆయన కర్నూలు రైల్వే స్టేషన్ నుంచి వీడుకోలు పలికారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తితో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా క్రీడాకారులు విజేతలుగా నిలిస్తే ప్రత్యేకంగా నగదు నజరానాన్ని అందజేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి,ప్రైవేట్ స్కూల్ పిఈటిల సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న సుంకన్న,డిఎస్ఏ ఫెన్సింగ్ శిక్షకుడు మహేశ్వరరావు, వాలీబాల్ శిక్షకుడు రవి, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో ముద్దాయికి మూడేళ్లు జైలు శిక్ష, రూ. 20 వేలు జరిమాన

### కర్నూలు జిల్లా స్పెషల్ ఫోక్సో కోర్టు తీర్పు వెలువరింపు.

### ముద్దాయిలకు కఠిన శిక్షల కై గట్టి చర్యలు చేపట్టిన ... జిల్లా ఎస్పీ.



కర్నూలు ప్రతినిధి జనవరి 09 (రిపబ్లిక్ న్యూస్) కర్నూలు పట్టణం లోని బుధవార పేటలో గౌండ( బేల్ దార్) గా బొగ్గుల రాజేష్ ( 30. సం.రాలు) పని చేస్తున్నాడు . కర్నూలు , బుధవార పేటలో 10 సం.రాల ఓ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, అసభ్యకర ఫోటోలు చూపిస్తూ, మాట్లాడటంతో పాటు లైంగికంగా బలవంతం చేశాడు.

సదరు బాలిక తల్లి యశోధ ఫిర్యాదు మేరకు 2021 జూన్ 23 వ తేదీన కర్నూలు మూడవ పట్టణ పోలీసు స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 372 / 2021 u/s 12 of పోక్సో యాక్ట్ ( SC No : 50 / 2021 ఆఫ్ ఫోక్సొ ఆక్ట్ నమోదు చేశారు. అప్పటి కర్నూలు మూడవ పట్టణ ఎస్సై రెహమతుల్లా , మహిళా పియస్ ఎస్సై కొండయ్య లు దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. అన్ని కోణాల్లో విచారించిన కర్నూలు జిల్లా స్పెషల్ పోక్సో కోర్టు ( 7th అడిషనల్ ఇంచార్జ్) జడ్జి భూపాల్ రెడ్డి నిందితుడు బొగ్గుల రాజేష్ కు మూడేళ్లు జైలు శిక్ష, రూ. 20 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. స్పెషల్ పి.పిలు వెంకటేశ్వరెడ్డి , ప్రతాప్ రెడ్డి, దర్యాప్తు అధికారులు కర్నూలు త్రీ టౌన్ కు చెందిన ఎస్సై రెహమతుల్లా, మహిళా పియస్ ఎస్సై కొండయ్య, కర్నూలు త్రీ టౌన్ కోర్టు కానిస్టేబుల్స్ జాన్సన్ ఇమ్మానుయేల్ ,కిశోర్ లను కర్నూలు జిల్లా ఎస్పీ అభినందించారు.

# నారాయణలో ముందస్తు సంక్రాంతి సంబరాలు






కర్నూలు ప్రతినిధి జనవరి 09 (రిపబ్లిక్ న్యూస్): స్థానిక మాధవ నగరలోని నారాయణ పాఠశాలలో స్కూల్ ఎ జి ఎం రమేష్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పండగ సంబరాలకు ప్రిన్సిపాల్ మహమ్మాద్ అల్తాఫ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పండగ విశిష్టతను వివరించారు. పల్లె ప్రజలు ఆనందోత్సవాలతో మూడు రోజులపాటు జరుపుకునే తెలుగు పండుగ సంక్రాంతి, ఈ ఉత్సవాలను కొందరు నెలరోజులపాటు జరుపుకోగా, దక్షిణ భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో పండుగను భోగి, మకర సంక్రాంతి, కనుమ పేర్లతో పిలుస్తారని గుర్తు చేశారు. సంక్రాంతి పండగ రైతులకు పంటలు చేతికి వచ్చే సమయం కాబట్టి తమను భోగ భాగ్యాలతో ఎప్పటికీ ఇలాగే ఉంచమని కోరుకుంటూ ధాన్యం, పాలు కలిపి వండిన నైవేద్యంతో ఇంద్రుణ్ణి, విష్ణువుని పూజిస్తారన్నారు. అనంతరం విద్యార్థులకు గాలి పాటలు ఎగుర వేయటం, ముగ్గుల పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. చివరగావిద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏ డి వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్స్ నాగేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొత్త రోడ్డు వేయాలని కోరతే..

## పాత రోడ్డుపై కొత్త గుంతలు తవ్వి వదిలేశారు.

### నగర ప్రజలపై పగబట్టినట్లుగా వ్యవహరిస్తున్న నగరపాలక సంస్థ ఇంజనీర్లు .





కర్నూలు. ప్రతినిధి జనవరి 9 (రిపబ్లిక్ న్యూస్) 60 అడుగుల రోడ్డు కోసం కోట్ల రూపాయల విలువైన స్థలాన్ని నగరపాలక సంస్థకు స్వాధీనం చేసి ఏళ్లు గడుస్తున్నా.. గుంతల్లో మట్టి వేసి రోడ్లను చదువును చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడ వల్ల రోజురోజుకు ప్రమాదాలు పెరుగుతున్నాయని స్థానిక కాలనీల అసోసియేషన్ల ప్రతినిధులు న్యాయవాది ఎన్ చంద్రశేఖర్, ఏ బలరాం రెడ్డి, ఎన్ గోపీనాథ్ విమర్శించారు. ఈరోజు ఉదయం స్థానికులు పి పి ఎస్ ఎస్ నాయకులతో కలిసి విష్ణు టౌన్షిప్ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతలు పడ్డ 60 అడుగుల రోడ్డుపై కొత్త రోడ్డు వేయాలని నగరపాలక సంస్థ అధికారులను కోరగా.. పాత రోడ్డుపై కొత్తగా గుంతలు తొవ్వి వదిలేసారని.. దీనివల్ల రోజు ప్రమాదాల జరుగుతున్నా.. సంబంధిత ఇంజనీరు కాంట్రాక్టర్లు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి మాట్లాడుతూ నగరంలో రోడ్లలో మరమ్మతుల పేరుతో గుంతలు తవ్వి వదిలివేయడంతో ప్రజలు ఇబ్బందులకు గురిరౌతున్నారని అన్నారు. నగరపాలక సంస్థలో కొందరు ఇంజనీర్లు ప్రజల సమస్యలపై స్పందించకపోగా పగబట్టినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వెంటనే గుంతలు పడ్డ రోడ్డను బాగు చేయకపోతే జరగరానిది ఏదైనా జరుగుతే పోలీస్ స్టేషన్లలో కేసులు వేస్తామని కొందరు ప్రజలు హెచ్చరిస్తున్నారని తెలిపారు. కమిషనర్ గారు సూపరిండెంట్ ఇంజనీర్ గారు జోక్యం చేసుకొని వెంటనే కుంతలు బండ రోడ్లను బాగు చేయించాలని కోరారు. అభివందనములతో ఇరిగినేని పుల్లారెడ్డి

# దైవ భక్తికి ప్రతీక ఇస్తేమా

## నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి



**పాములపాడు జనవరి 9 (రిపబ్లిక్ న్యూస్):-** ప్రతి ఒక్కరిలో దైవ భక్తిని పెంపొందించేందుకు తబ్లిక్ ఇస్తేమా ప్రతీకగా నిలుస్తుందని నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. గురువారం శ్రీశైలం నియోజకవర్గంలోని, ఆత్మకూరు పట్టణంలో ఏర్పాటు చేసిన ఉమూమి తబ్లిక్ ఇజ్ తేమా (ఇస్తేమా) ను తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు %డ% మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సందర్శించి ఇస్తేమాకు దేశం నలుమూలల నుండి వచ్చిన ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇస్తేమాకు సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి, అన్ని వసతులు ఏర్పాటుచేసిన నిర్వాహకులకు, అధికారులకు ఆయన నంద్యాల ఎంపీ-డాక్టర్.బైరెడ్డి శబరి తరపున అభినందనలు తెలియజేశారు. మనసుకి ముఖ్యంగా మూడు భయాలు ఉండాలన్నారు. ఒకటి దేవుడు అంటే భయం ఉండాలనీ,రెండు తల్లిదండ్రులంటే భయం ఉండాలనీ, సమాజం అంటే భయం ఉండాలనీ ఈ మూడు భయాలు ఉంటే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. అన్ని మతాలవారు అభివృద్ధి చెందాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల్లో దైవభక్తిని పెంపొందించేందుకు ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు జరగడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు , ప్రభుత్వ టెలికామ్ అడ్వైజరి సలహా కమిటీ మెంబర్ కురువ.రమేష్, నాగేశ్వరరావు, లాయర్ జమతుల్లా, గౌస్ లాజం ,సతీష్ రెడ్డి, లోకేష్ ,మల్లికార్జున రెడ్డి ,గుణశేఖర్ రెడ్డి, బాలీశ్వర్ రెడ్డి,మహబూబ్ బాషా,తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు వాసి ముసద్ది శివారెడ్డి కి డాక్టరేట్




కర్నూలు ప్రతినిధి జనవరి 0 9 (రిపబ్లిక్ న్యూస్) మానవతా సంస్థ పూర్వనగర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన ఎం. శివారెడ్డి సేవలకు గుర్తింపుగా అమెరికన్ యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ. వారు సోషల్ సర్వీస్ కింద అమెరికన్ యూనివర్సిటీ వారితో కలిసి గౌరవ డాక్టరేట్ ను ఎంపిక చేశారు. పాండిచ్చేరిలో జరిగిన కార్యక్రమంలో శివారెడ్డికి అతిథులు పాండిచ్చేరి అసెంబ్లీ స్పీకర్ మరియు హెల్త్ మినిస్టర్ అమెరికన్ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ లు డాక్టరేట్ ను ప్రదానం చేశారు. డాక్టరేట్ అందుకున్న శివారెడ్డికి మాన వత సంస్థ జిల్లా కన్వీనర్ మనోహర్ రెడ్డి, సభ్యులు పాటిల్ హనుమంతరెడ్డి, చింతపల్లి రామకృష్ణ, శోభన్ బాబు, ఐ.ఎం.స్వామి శుభాకాంక్షలు తెలిపారు.

# బి తాండ్రపాడు గ్రామపంచాయతీ పరిధిలో రెవెన్యూ సదస్సు




కర్నూలు ప్రతినిధి జనవరి 0 9 (రిపబ్లిక్ న్యూస్): బి తాండ్రపాడు గ్రామపంచాయతీ పరిధిలో రెవెన్యూ సదస్సు జరిగినది ఈ సదస్సుకి స్పెషల్ కలెక్టర్ హాజరుకాగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గత సంవత్సరం క్రితం పేదలకు వేయించినటువంటి గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని రెవెన్యూ సదస్సులో వినతిపత్రం అందజేయడం జరిగినది. పేదలు వేసుకున్న గుడిసెలలో మౌలిక వసతులైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రము అంగన్వాడి కేంద్రము స్కూలు రోడ్లు మురికి కాలువలు కరెంటు సమస్యలను పరిష్కరించాలని స్పెషల్ కలెక్టర్ మరియురెవిన్యూ సదస్సులో పాల్గొన్న కర్నూల్ రూరల్ ఇంచార్జ్ ఎమ్మార్వో శివకుమార్ వినతి పత్రం ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి నగర సహాయ కార్యదర్శి సి మహేష్ సిపిఐ నగర నాయకులు పుల్లయ్య రాముడు భాష మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా సముచిత స్థానం కల్పించిన మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి, శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిలకు కృతజ్ఞతలు...



## డాక్టర్ దాల్మిల్ అమీర్.

నంద్యాల, జనవరి 9, రిపబ్లిక్ న్యూస్ : వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నిక చేసినందుకు కృషి చేసిన, సముచిత స్థానం కల్పించిన మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, నాగిని రవి సింగారెడ్డి గారికి ప్రత్యేకంగా డా. దాల్మిల్ అమీర్ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నిక చేసి గొప్ప అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. నంద్యాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానాని తెలిపారు. మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ముందస్తుగా నేడు కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఇటీవల అమెరికన్ యూనివర్సిటీ వారిచే గౌరవ డాక్టరేట్ పొందిన సంధర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి డా. దాల్మిల్ అమీర్ బాషకు శు భాకాంక్షలు తెలియజేశారు.



# ఒక నేత్రదాత తో ఇద్దరికీ కంటిచూపు

## గోనూరు యుగంధర్ శెట్టి - మానవతా ఐ డొనేషన్ కమిటీ చైర్మన్.

కర్నూలు ప్రతినిధి జనవరి 0 9 (రిపబ్లిక్ న్యూస్)
జనవరి 9 వ తేదీన స్థానిక వెంకటాద్రి నగర్ నందులి రామాయణం భ్రమరాంబా గారు 65 పరమపదించారు,వీరి భర్త సుధాకర్ కుమారులు సుజయ్ బాబు సుదర్శన్,కుమార్తె సునీత గారలకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంటు
శోభన్ బాబు, ఐ డొనేషన్ కమిటీ చైర్మన్ గోనూరు యుగంధర్ శెట్టి నేత్ర దానం గురించి సభ్యులకు వివరించడం జరిగింది, వెంటనే ఆ కుటుంబ సభ్యులు ఒప్పుకున్నారు, వెంటనే కోట్ల విజయభాస్కర రెడ్డి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఐ బ్యాంక్ టెక్నీషియన్స్ నాగన్న ప్రదీప్ కు తెలపగా వారు వెంటనే



వచ్చేసి నేత్రాలను తీసుకోవడం జరిగింది.ఒకే వారంలో ఇద్దరి తో నేత్రదానాలు చేయించడం, గత 4. నెలలో 5. మంది నేత్రదానం చేయడం వలన 10.మందికి చూపు రావడం జరిగింది ఈ ప్రోగ్రాం చేస్తున్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ కేజీ గోవిందరెడ్డి ప్రత్యేకమైన అభినందన తెలియజేశారు. నేడు, దృష్టి లోపం కారణంగా రోజువారీ జీవనంతో పోరాడుతున్న రోగులకు దృష్టిని పునరుద్ధరించడానికి వైద్య శాస్త్రం తగినంతగా అభివృద్ధి చెందింది. ప్రజలు మరణించిన తర్వాత కూడా నేత్రదానంతో ఇతరులకు సహాయం చేస్తున్నారు అని మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు శోభన్ బాబు గారు చెప్పారు.మరణించిన వారికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నుండి ఫ్రీజర్ బాక్స్, వైకుంఠ రథం ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ప్రెసిడెంట్ శోభన్ బాబు ఐ డొనేషన్ కమిటీ చైర్మన్ గోనూరు యుగంధర్ శెట్టి మెంబర్షిప్ డెవలప్మెంట్ చైర్మన్ పోలేపల్లి శేషయ్య, వైస్ ప్రెసిడెంట్ నాగేళ్ళహరి కిషన్, ప్రోగ్రాం కమిటీ కో చైర్మన్ మురళి మొదలు పాల్గొన్నారు

# లైంగిక దాడులను అరికట్టడమే లక్ష్యం

## పసిపిల్లలపై బ్యాడ్ టచ్ జూ ఎన్టీఆర్ జరిగితే తీసుకోవాల్సిన చర్యలపై ఆడియో , వీడియో సి.డి ని ఆవిష్కరణ చేసిన కర్నూలు జిల్లా ఎస్పీ

**ఎవరైనా లైంగిక నేరాలకు పాల్పడితే వెంటనే డయల్ 100 , డయల్ 112**

**పిర్యాదు చేయండి.**

**మిడియా , జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన.జిల్లా ఎస్పీ .**




కర్నూలు ప్రతినిధి జనవరి 09 (రిపబ్లిక్ న్యూస్)
లైంగిక నేరాల నుంచి పిల్లలకు రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యంతోనే అవగాహన కు ఆడియో, విడియో సిడి ని విడుదల చేశామని కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ తెలిపారు. ఈ సంధర్బగా జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో బ్యాడ్ టచ్ జరిగితే తీసుకోవాల్సిన చర్యల పై ఆడియో , వీడియో సి.డి ని జిల్లా ఎస్పీ ఆవిష్కరణ చేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.చాలా చోట్ల చిన్న పిల్లల పై లైంగిక దాడులు జరుగుతున్నాయన్నారు.
పసిపిల్లలు బాడ్ టచ్ జరిగినప్పుడు సమాజానికి భయపడి , తల్లితండ్రులకు చెబితే వారు తిడితారేమో అని, చదువుమానిపిస్తారెమో అని భయపడకుండా డయల్ 100 కు , డయల్ 112 కు పిర్యాదు చేయాలన్నారు. టీనేజ్ పిల్లలు ఇంట్లో చెబితే చదువు తల్లిదండ్రులు మాన్పిస్తారెమో అని భయపడి చెప్పడంలేదన్నారు. ధైర్యంగా తల్లిదండ్రులకు , టీచర్లకు గాని, పోలీసులకు తెలియజేయాలన్నారు. పోలీసులకు సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. బాధితులు ఎవరైనా ఫిర్యాదు చేస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. 5 నిమిషాల విడియో ద్వారా చిన్న పిల్లలకు




అవగాహన కల్పించేందుకు కర్నూలు పోలీసులు చర్యలు చేపట్టారన్నారు. పాఠశాలలలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ , మహిళల పై నేరాలు, సైబర్ నేరాలు జరగకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మీడియా కూడా తమ వంతుగా పోలీసులకు సహాకారం అందించాలన్నారు.
ఈ బ్యాడ్ టచ్ విడియోను మీడియా లో బాగా పబ్లిసిటి వచ్చే విధంగా చూడాలన్నారు. చిన్న పిల్లల కు అవగాహన కల్పించాలన్నారు. మిడియా జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ గారు సంక్రాంతి శు భాకాంక్షలు తెలియజేశారు. బ్యాడ్ టచ్ అవగాహన కార్యక్రమం లో ముఖ్యపాత్ర వహించి కృషి చేసిన కోడుమూరు సిఐ తబ్రేజ్ , సంగీత దర్శకులు ఫయూమ్ , గాయకుడు కరీముల్లా, డ్యాన్సర్స్,






నటీనటులు, పోలీసులు, విద్యార్థులను జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మన్ జి. హుస్సేన్ పీరా, కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, కర్నూలు పట్టణ సిఐలు , ఎస్సైలు , మహిళా పియస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# తిరుపతి ఘటన పై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎం.పి బస్తిపాటి నాగరాజు

కర్నూలు ప్రతినిధి జనవరి 9 (రిపబ్లిక్ న్యూస్): తిరుపతి ఘటన పై కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు ఒక ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు...వైకుంఠ ద్వార దర్శనం టికెట్ల జారీ నేపథ్యంలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతి చెందడం తనను తీవ్ర మనోవేదనకు గురి చేసిందన్నారు.. ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా టిటిడి మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కోరిన ఎం.పి, మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందన్నారు.. మృతి చెందిన ఒకోకరికి రూ 25 లక్షలు చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించిందని ఎం.పి తెలిపారు..



# తిరుపతి ఘటన అత్యంత బాధాకరం

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు: పి మురళి కృష్ణ

కర్నూల్ ప్రతినిధి జనవరి 09 (రిపబ్లిక్ న్యూస్)
తిరుపతి ఘటన అత్యంత బాధాకరమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మాజీ సభ్యులు పీ మురళీకృష్ణ అభిప్రాయ పడ్డారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రికా ప్రకటన విడుదల చేస్తూ వైకుంఠ ఏకాదశి దర్శనం టోకెన్ల కోసం వచ్చిన భక్తులు తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని మృతుల కుటుంబాలకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియ జేస్తున్నామని దేవస్థానం చరిత్రలో తొలిసారి విషాద సంఘటన అని అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడం ఈ ఘటనకు కారణం కావచ్చు అని మృతుల కుటుంబాలకు 50 లక్షలు నష్టపరిహారం ప్రభుత్వం ప్రకటించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసి కూడా కనీస ఏర్పాట్లు చేయకపోవడం పాలన యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనమనీ ఆరుగురు భక్తులు చనిపోయిన ఘటనపై నైతిక బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం వహించాలని చనిపోయిన కుటుంబాలకు రూ.25 లక్షలు పరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం అన్యాయమని ఒక్కో కుటుంబానికి 50 లక్షల రూపాయల పరిహారం ప్రకటించాలని, ఇంట్లో అర్హులు ఉంటే ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.



# పాఠశాలలకు సంక్రాంతి సెలవులు

కర్నూలు ప్రతినిధి జనవరి 0 9 (రిపబ్లిక్ న్యూస్)
జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు యాజమాన్యములలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలియజేయడమేమనగా అకాడమిక్ క్యాలండర్ 2024-25 ప్రకారము సంక్రాంతి సెలవులు తేది:10.01.2025 నుండి 19.01.2025 వరకు ప్రకటించడమైనది. పాఠశాలలు తేది:20.01.2025 సోమవారము న పునః ప్రారంభమవుతాయి.అలాగే మిషనరీ పాఠశాలలకు సంక్రాంతి సెలవులు 11.01.2025 నుండి 15.01.2025 వరకు ప్రకటించడమైనది. మిషనరీ పాఠశాలలు 16.01.2025 గురువారం పునః ప్రారంభమవుతాయి.సంక్రాంతి సెలవుల్లో పదవ తరగతి బోధిస్తున్న ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ఫోన్ ద్వారా విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ అసైన్మెంట్ ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేసి మార్చి 2025 లో జరగబోయే %ూాజ% పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేయాలని కొరడమైనది.జిల్లా లోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ విషయాన్ని గమనించవలసినదిగా జిల్లావిద్యాశాఖాధికారి .యస్.శ్యాముల్ పాల్ ఒక ప్రకటనలో తెలియజేసారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎన్ఎండి ఫయాజ్



గోస్పాడు డిసెంబర్ 9( రిపబ్లిక్ న్యూస్) : గోస్పాడు మండలంలోని జిల్లెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎన్ఎండి ఫయాజ్ గురువారం సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న డాక్టర్లను అడిగి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ హాస్పిటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వచ్చే రోగులతో ఆప్యాయంగా మాట్లాడాలని, రోగిని ప్రేమించలేని డాక్టర్ కూడా రోగి తోనే సమానమని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీటి సమస్య , సౌచాలయ సమస్య, ప్రధాన సమస్యలుగా ఉన్నాయని వర్షం పడిన ప్రతిసారి గోడల ద్వారా నీరు లీకేజీ అవుతుందని సంబంధిత డాక్టర్లు ఫయాజ్ కి తెలియజేయగా, అందుకు ఎన్.ఎం.డి ఫయాజ్ ఈ సమస్యలను తక్షణమే మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తామని అన్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా వేసిన సీసీ రోడ్లను, మినీ గోకులాల పనితీరును గమనించి అటు పిమ్మట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని సమస్యలను కూడా పాఠశాల హెచ్ఎం ద్వారా తెలుసుకున్నారు. అసంపూర్తిగా సగం మధ్యలో ఆగిపోయిన తరగతిగదుల నిర్మాణాలను చూసి మనసు చలించి పోయిందని మనిషి మనుగడకు ప్రధానమైనది విద్యని, విద్యాలయాల అభివృద్ధికి వెనకాడ బోమని మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఫయాజ్ వెంట ఉర్దూ డిఐ అసముద్దీన్, టిడిపి మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సుప్రీంలో కెటిఆర్‌కు చుక్కెదురు

## క్వాష్ పిటిషన్ అత్యవసర విచారణకు నో
## 15న విచారిస్తామన్న చీఫ్ జస్టిస్ ఖన్నా



న్యూఢిల్లీ,:
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సుప్రీం కోర్టులో ఊరట లభించలేదు. ఆయన వేసిన క్వాష్ పిటిషన్‌ను శుక్రవారం విచారణకు తీసుకునేందుకు చీఫ్ జస్టిస్ నిరాకరించారు. ఈనెల 15న సుప్రీంలో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై విచారణ జరుగనుంది. 15వ తేదీన విచారణకు లిస్ట్ చేసినందున అదే రోజు విచారిస్తామని సీజే స్పష్టం చేశారు. అప్పటి దాకా కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసుకు సంబంధించి తెలంగాణ హైకోర్టు... కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన విషయం తెలిసిందే. అలాగే మధ్యంతర ఉత్తర్వులను కూడా హైకోర్టు కొట్టివేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో కేటీఆర్ పిటిషన్‌ను దాఖలు చేశారు. అత్యవసరంగా విచారణకు తీసుకోవాలని కేటీఆర్ తరపు న్యాయవాదులు కోరినప్పటికీ సుప్రీం కోర్టు సీజేఐ నిరాకరించారు. హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన వెంటనే సుప్రీం కోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. అయితే దాన్ని అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదంటూ 15 విచారణ జరుపుతామంటూ ఆరోజు లిస్ట్ చేశారు. అయితే ఈరోజు కేటీఆర్ తరపు న్యాయవాదులు సీజేఐ ధర్మాసనం ముందు హాజరై.. ఇది చాలా సున్నితమైన అంశమని.. కేటీఆర్ అరెస్ట్ అయ్యే అవకాశం ఉన్నందున్న ఈరోజు లేదా రేపు విచారణ జరపాలని కేటీఆర్ న్యాయవాదు కోరారు. అయితే ఇది అంత అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడుతూ ఈనెల 15న విచారణకు లిస్ట్ చేసినందున ఇక ఆరోజే విచారస్తామని సంజీవ్ కన్నా నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.

----------------------

# ఎపి అప్పుడూ..ఇప్పుడూ ఐటి కేంద్రమే

## డిజిటల్ టెక్నాలజీ సదస్సులో కేంద్రమంత్రి రామ్మోహన్

విశాఖపట్నం,: ఆంధ్రప్రదేశ్ ఎప్పుడూ ఐటీకి కేంద్రంగా ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన ఏపీ డిజిటల్ టెక్నాలజీ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 'సీఎం చంద్రబాబు ఐటీతో పాటు డీప్ టెక్నాలజీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. దీనికి ప్రధాన కేంద్రంగా విశాఖను తయారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఎక్కడికి వెళ్లినా విశాఖను టెక్ హబ్‌గా ప్రమోట్ చేస్తున్నారు. బుధవారం ప్రధాని మోదీ రూ.2 లక్షల కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. లోకేశ్ కృషితో విశాఖలో టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభించనుంది. గూగుల్ కూడా పెట్టుబడులు పెట్టనుంది. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ వచ్చాకే అభివృద్ధి ఒక స్థాయిలో పెరిగింది. విశాఖకు బహుళ జాతి సంస్థలు పెట్టుబడులతో వస్తే నగరం బాగా అభివృద్ధి చెందుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ, ఉత్తరాంధ్రపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. భవిష్యత్తులో ఈ నగరాన్ని ప్రపంచానికే గర్వ కారణంగా నిలిచేలా తీర్చిదిద్దుతాం. పౌర విమానయాన శాఖ తరఫున డ్రోన్ టెక్నాలజీ, ఏవియేషన్‌లో ఏపీకి ప్రాధాన్యత ఇస్తున్నాం' అని రామ్మోహన్‌నాయుడు చెప్పారు.

# తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

## మృతుల కుటుంబాలకు ముర్ము, మోడీల సంతాపం

న్యూఢిల్లీ,:బుధవారం తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఘటన పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు తన హృదయపూర్వక సానుభూతిని తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆమె కోరారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో చాలా మంది మరణించారని తెలిసి బాధపడ్డాను. మృతుల కుటుంబాలకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని రాష్ట్రపతి ముర్ము ఎక్స్ పై ఒక పోస్ట్‌లో తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరుపతి తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోవడం పట్ల సంతాపం తెలిపారు. ఈ మేరకు ఎక్స్ పై ఒక పోస్ట్‌లో ప్రధానమంత్రి కార్యాలయం ఇలా పేర్కొంది. 'ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో జరిగిన తొక్కిసలాట బాధాకరం. తమ సన్నిహితులను మరియు ప్రియమైన వారిని కోల్పోయిన వారి పట్ల నా సానుభూతి. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని నేను ప్రార్థిస్తున్నాను. బాధితులకు ఏపీ ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తోంది.' అని పేర్కొన్నారు. తిరుమల కొండలపై వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం టిక్కెట్ల కోసం బుధవారం రాత్రి వందలాది మంది భక్తులు పోటీ పడుతుండగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించగా, డజన్ల కొద్దీ మంది గాయపడ్డారు.

# నిజ్జర్ హత్య కేసులో నలుగురికి ఊరట

## బెయిల్ మంజూరు చేసిన కోర్టు



న్యూఢిల్లీ,: ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య ఘటనలో అరెస్టయిన నలుగురికి బెయిల్ మంజూరయ్యింది. ఈ హత్యా ఘటన తరవాత భారత్, కెనడా ల మధ్య దౌత్య విభేదాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ కేసుపై దర్యాప్తు చేపట్టిన టొరంటో పోలీసులు.. గతేడాది నలుగురు భారతీయులను నిందితులుగా పేర్కొంటూ అరెస్టు చేశారు. తాజాగా వారికి బెయిల్ మంజూరైంది.నిజ్జర్ కేసు లో ఫస్ట్ డిగ్రీ అభియోగాలపై కరణ్ బ్రార్, కమల్ ప్రీత్ సింగ్, కరణ్ ప్రీత్ సింగ్, అమర్‌దీప్ సింగ్‌ను గతేడాది మే నెలలో కెనడా పోలీసులు అరెస్టు చేశారు. భారత్‌కు చెందిన వీరిలో ముగ్గురు ఎడ్మంటర్ ప్రాంతంలో నివసిస్తుండగా.. అమర్‌దీప్ బ్రాంప్టన్ వాసి. గత కొన్ని నెలలుగా జైల్లో ఉన్న వీరికి కెనడాలోని దిగువ కోర్టు తాజాగా బెయిల్ మంజూరుచేసింది. అనంతరం ఈ కేసు విచారణను బ్రిటీష్ కొలంబియా సుప్రీంకోర్టుకు బదిలీ చేస్తున్నట్లు తెలిపింది. దీనిపై ఫిబ్రవరి 11న తదుపరి విచారణ జరగనుంది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ 2023 జూన్‌లో బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంతంలో హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ ఘటన వెనక భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ అప్పట్లో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఈ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. వాటిని సమర్థించే ఆధారాలు ఇవ్వాలని.. ఆ తర్వాతే తదుపరి చర్యలు తీసుకుంటామని పలుమార్లు స్పష్టంగా చెప్పింది. అయినప్పటికీ కెనడా మాత్రం ఆరోపణలు చేయడం మానలేదు. ఈక్రమంలోనే నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మ పేరును చేర్చడంతో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సంజయ్‌వర్మ సహా ఆ దేశంలోని మన దౌత్యవేత్తలను భారత్ వెనక్కి రప్పించింది. అదే సమయంలో దిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించాలన్న నిర్ణయం తీసుకుంది. దీంతో ఒట్టావా కూడా మన దౌత్యవేత్తలపై బహిష్కరణ వేటు వేసింది.

# అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం

## బిల్లుకు ఆమోద ముద్ర వేసిన గవర్నర్ - సత్వరం చట్టం అమలకు చర్యలు తీసుకుంటాం
## తెలంగాణరెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

హైదరాబాద్,,జనవరి 09 (రిపబ్లిక్ న్యూస్):



'భూ భారతి-2024' చట్టానికి గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. దీంతో ఇది చట్టరూపం దాల్చింది. గవర్నర్ ఆమోదం తెలపటంతో వీలైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తెస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. గవర్నర్ ఆమోదించిన భూ భారతి చట్టం బిల్లు కాపీని సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ మంత్రి పొంగులేటికి అందజేశారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. చరిత్రాత్మక భూ భారతి చట్టాన్ని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆమోదించడంతో వీలైనంత త్వరగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఈ చట్టాన్ని రూపొందించామని పేర్కొన్నారు. ఇందులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి అభిప్రాయాలను క్రోడీకరించి సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. డిసెంబర్ 20వ తేదీన భూభారతి బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం డిసెంబర్ 30వ తేదీన గవర్నర్ కార్యాలయానికి భూభారతి బిల్లు చేరింది. ఈరోజు భూభారతి చట్టానికి ఆమోదం తెలుపుతూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. దీంతో త్వరలోనే భూభారతి మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. మార్గదర్శకాలపై సర్కార్ కసరత్తు చేస్తోంది. ఆర్వోఆర్ - 2020 వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేసిందని విమర్శించారు. కొందరికి సేవ చేయడానికి మాత్రమే పరిమితమైన రెవెన్యూ సేవలను అందరికీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కాగా... ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేసి భూభారతి పోర్టల్‌ను ఏర్పాటు చేసింది. ర్వోఆర్-2020ను కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తూ.. ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టం అమల్లోకి రానుంది. గత ఏడాది డిసెంబర్ 18న భూభారతి చట్టం బిల్లును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా.. అదే నెల 20, 21 తేదీల్లో శాసనసభ, మండలి ఆమోదం తెలిపింది. ఆపై గర్నవర్‌కు ఈ బిల్లును పంపగా.. ఈరోజు భూభారతికి ఆమోదం తెలిపారు గవర్నర్. భూభారతితో రైతులకు ప్రయోజనం చూకూరుతుందని ఇది వరకే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తెలిపారు. గత ప్రభుత్వంలో కొందరి గుప్పిట్లోనే పరిమితమైన రెవెన్యూ సేవలను గ్రామస్థాయి వరకు విస్తరించడానికి తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. గ్రామాలలో రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని, ఇప్పటికే కసరత్తు కొలిక్కి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ఆలోచనల కు అనుగుణంగా రెవెన్యూ విభాగం పనిచేయాలన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందని.. రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువ చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ప్రత్యేక వెబ్‌సైట్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన 95శాతం పూర్తయిందని మంత్రి తెలిపారు. జీహెచ్ఎంసీలో 88శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తి అయ్యిందని వివరించారు.

# ఏఐ ద్వారా 19 ఏళ్ల నాటి ట్రిపుల్ మర్డర్ కేసును ఛేదించిన పోలీసులు

**స్నేహితుడి సాయంతో ప్రేమించిన యువతి, కవలలను హత్య చేసిన సైనికోద్యోగి**

**అజ్ఞాతంలో ఉన్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన కేరళ పోలీసులు**

**కోర్టు ఆదేశాలతో నిందితులను విచారిస్తున్న పోలీసులు**

జనవరి 09 (రిపబ్లిక్ న్యూస్):
నేరం చేసిన వాళ్లు ఎంత కాలంపాటు తప్పించుకుని తిరిగినా చివరికి పోలీసులకు చిక్కడం ఖాయమని మరోసారి రుజువు అయింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాయంతో 19 ఏళ్ల క్రితం నాటి ట్రిపుల్ మర్డర్ కేసును కేరళ పోలీసులు ఛేదించారు. పేర్లు మార్చుకుని మహిళా టీచర్లను వివాహం చేసుకుని జీవనం సాగిస్తున్న ఇద్దరు నిందితులను (సైనికాధికారులు) పోలీసులు అరెస్టు చేశారు. ఒక మహిళను ప్రేమ పేరుతో మోసం చేసి ఆమెను గర్భవతిని చేసిన ఓ సైనికాధికారి.. ఆమెకు కవల పిల్లలు జన్మించిన తర్వాత మోహం చాటేసి తన స్నేహితుడి సాయంతో పిల్లలు సహా ఆమెను హత్య చేశాడు. ఆ తర్వాత వారు ఇద్దరూ సైన్యం నుంచి పారిపోయారు. కేరళ రాష్ట్రం కొల్లం జిల్లాకు చెందిన



సైనికోద్యోగి దిబిల్ కుమార్ (28)కు 2005లో రంజిని అనే యువతితో పరిచయం ఏర్పడింది. ఇద్దరూ ప్రేమించుకున్నారు. వివాహం కాకుండానే కొల్లం జిల్లా అంచల్ పట్టణంలో సహజీవనం చేశారు. దీంతో ఆమె గర్భవతి అయింది. ఆ సమయంలో దిబిల్ కుమార్ దేశ సరిహద్దులో సైన్యంలో విధులు నిర్వహిస్తున్నాడు. రంజిని గర్భవతి అనే విషయం తెలిసి తనకు ఆమె గర్భంతో సంబంధం లేదని మోహం చాటేశాడు. దీంతో బాధితురాలు రాష్ట్ర మహిళా హక్కుల కమిషన్ కు దిబిల్ కుమార్‌పై ఫిర్యాదు చేసింది. ఈ పరిణామంతో దిబిల్ కుమార్ సైన్యంలోని తన సహచర మిత్రుడు రాజేశ్‌ను సంప్రదించాడు. దీంతో బాధితురాలి తల్లి వద్దకు రాజేశ్ వెళ్లి తాను సమస్య పరిష్కరిస్తానని, దిబిల్ కుమార్ తో వివాహం జరిపిస్తానని నమ్మబలికాడు. ఫిబ్రవరి 10, 2006న రంజిని తల్లి .. కుమార్తె పిల్లల బర్త్ సర్టిఫికేట్ల కోసం బయటకు వెళ్లగా, ఇంట్లో ఒంటరిగా ఉన్న రంజిని, ఆమె ఇద్దరు కవల పిల్లలను రాజేశ్, దిబిల్ హత్య చేసి అక్కడి నుంచి పరారయ్యారు. నిందితులపై కేసు నమోదు చేసిన పోలీసులు వారి కోసం గాలించినా ఫలితం దక్కలేదు. ఇండియన్ ఆర్మీకి కూడా వారిద్దరూ హత్య కేసు నిందితులను తెలియజేశారు. అయితే వీరిద్దరూ సైనిక విధులకు హాజరు కావడం లేదని 2006 మార్చిలో సైన్యం నుంచి పారిపోయిన వారి జాబితాలో చేర్చారు. ఈ కేసు కేరళ హైకోర్టు వరకూ చేరడం, నిందితులు ఇద్దరూ చాలా కాలంగా పరారీలో ఉండటంతో హైకోర్టు 2010లో ఈ కేసును సీబీఐ అధికారులు విచారణ చేయాలని ఆదేశించింది. నిందితుల ఆచూకీ తెలిపిన వారికి పోలీసులు రూ.2లక్షల బహుమానం కూడా ప్రకటించారు. అయినా 19 ఏళ్ల వరకు ఇద్దరి ఆచూకీ లభించలేదు. అయితే వారం రోజుల క్రితం సిబీఐ అధికారులకు నిందితుల గురించి సమాచారం అందింది. ఇద్దరూ పాండిచ్చేరిలో మారు పేర్లతో ఉన్నారని, అక్కడ టీచర్ ఉద్యోగం చేస్తున్న ఇద్దరు కేరళ మహిళలను పెళ్లి చేసుకుని పిల్లలతో ఉన్నారని తెలుసుకున్నారు. ఏఐ సాయంతో సీబీఐ అధికారులు నిందితులను ధ్రువీకరించుకున్న తర్వాత అరెస్టు చేశారు. ఎర్నాకులం కోర్టులో నిందితులను ప్రవేశపెట్టారు. ఈ నెల 18వ తేదీ వరకు విచారణ కోసం పోలీస్ కస్టడీలో ఉంచాలని కోర్టు ఆదేశించింది. దీంతో నిందితులను కస్టడీలోకి తీసుకుని పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# నాకు అన్నీ తెలుసు, అయినా చెప్పలేను..

## తొలి రోజు కస్టడీలో వర్రా రవీందర్ రెడ్డి

**సోషల్ మీడియాలో అధికార పార్టీ నేతలపై అసభ్యకర పోస్టుల కేసులో వర్రా అరెస్ట్**

**నిన్న తొలి రోజు సుదీర్ఘంగా ప్రశ్నించిన పులివెందుల డీఎస్పీ**

**ఆధారాలు చూపించి మరీ ప్రశ్నించిన పోలీసులు**

**న్యాయవాది సమక్షంలో వర్రాను ప్రశ్నించి ఆడియో, వీడియో రికార్డ్ చేసిన అధికారులు**

తిరుపతి,జనవరి 09 (రిపబ్లిక్ న్యూస్):



'నాకు అన్నీ తెలుసు.. కానీ, సమాధానాలు మాత్రం చెప్పలేను'.. ఇదీ వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్ రెడ్డి కస్టడీలో పోలీసులకు ఇచ్చిన సమాధానం. అధికార పార్టీ నేతలపై అసభ్యకర పోస్టులు, మార్ఫింగ్ ఫొటోలు పెట్టిన కేసులో అరెస్ట్ అయిన వర్రాను నిన్న పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారించారు. పులివెందుల డీఎస్పీ మురళీనాయక్ దాదాపు 30 ప్రశ్నలు అడిగినట్టు తెలిసింది. ఎవరి ప్రోద్బలంతో ఈ పోస్టులు పెట్టారన్న దానికి రవీందర్ రెడ్డి నుంచి సరైన సమాధానం రాలేదని సమాచారం. అయితే, చాలా వరకు ప్రశ్నలకు తనకు సమాధానాలు తెలుసని, కాకపోతే చెప్పలేనని పేర్కొన్నట్టు తెలిసింది. ఆయన తరపు న్యాయవాది ఓబుల్‌రెడ్డి సమక్షంలో ఆడియో, వీడియో రికార్డు చేస్తూ విచారించారు. వర్రా ఆధ్వర్యంలోని మొత్తం 43 ఫేస్‌బుక్ ఖాతాలను సీజ్ చేశారు. వీటిలో సీఎం చంద్రబాబునాయుడు, మంత్రులు పవన్ కల్యాణ్, లోకేశ్, అనిత, వారి కుటుంబ సభ్యులతోపాటు షర్మిల, ఆమె తల్లి విజయ, సునీతకు సంబంధించి అసభ్యకర పోస్టులున్నాయి. వాటిని వర్రా ముందు ఉంచి ప్రశ్నించగా.. వాటిని తానే పెట్టినట్టు అంగీకరించినట్టు తెలిసింది. తనకు తెలియకుండా తన పేరుతో 18 నకిలీ ఖాతాలు సృష్టించి పోస్టులు పెట్టారని చెప్పినట్టు సమాచారం. కాగా, నిన్న కస్టడీ ముగిసిన వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి కడప జైలుకు వర్రాను తరలించారు. నేడు కూడా విచారణ కొనసాగనుంది.

# తెలుగమ్మాయి పెట్టుకున్న గొప్ప రూల్ !



తెలుగు అమ్మాయి ఐశ్వర్యా రాజేష్ తెలుగు సినిమాలు చేసింది చాలా తక్కువ. ఇప్పటి వరకూ కెరీర్ మొత్తంలో చేసిన తెలుగు సినిమాలు ఎన్ని అంటే ఓ నాలుగైదు కనిపిస్తాయి. అంతకు మించి టాలీవుడ్ లో ఆమె సాధించింది ఏం లేదు. కానీ కోలీవుడ్ లో మాత్రం అమ్మడు చాలా సినిమాలు చేసింది. అంజలి అలియాస్ సీతమ్మ లా అక్కడ బాగా ఫేమస్ అయింది. మలయాళం, కన్నడలో కూడా కొన్ని సినిమాలు చేసింది. అయితే విక్టరీ వెంకటేష్ తో కలిసి నటించిన %సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బాగా ఫేమస్ అవుతుంది. ఆ సినిమా రిలీజ్ కి ముందు దర్శకుడు అనీల్ రావిపూడి ప్రచారంలో భాగంగా ఐశ్వర్యా రాజేష్ సహా మిగతా టీమ్ తో చేయిస్తోన్న స్కిట్లు..ఇతర ఫన్నీ వీడియో బాగా వైరల్ అవుతోన్న సంగతి తెలిసిందే. దీంతో ఐశ్వర్య రాజేష్ మన తెలుగమ్మాయి అనే ప్రత్యేక అభిమానం చూపించే వారి సంఖ్య పెరుగుతుంది. తాజాగా ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఐశ్వర్యా రాజేష్ పాత్రల ఎంపిక విషయంలో ఎలా వ్యవహరిహిస్తుందో రివీల్ చేసింది. %-%సినిమాల్లో ప్రతీ అవకాశం గొప్పదే. మంచి అవకాశం వచ్చిందంటే దాన్ని ఈజీగా తీసుకోకూడదు. ఏదో ఒకటి చేయాల్సిందేనన్న తపన ఉండాలి. నా వరకూ ప్రతీ సినిమా కూడా తొలి అడుగుగానే భావిస్తా. నేను చేసే ప్రతీ పాత్ర సమాజానికి ఎంతో కొంత ఉపయోగ పడాలి అని భావిస్తాను. అలాంటి పాత్రతో సమాజంలో చిన్న మార్పు వచ్చినా నాకు ఎంతో సంతోషం. సినిమా అనేది నా స్వార్ధం అయితే అదే స్వార్ధంతో ఏదైనా చిన్న మార్పు తేగలను అన్న ఆశ నాలో ఉప్పుడూ ఉంటుంది. నాకు రీమేక్ సినిమాలు చేయడం ఇష్టం ఉండదు. కానీ %-%ది గ్రేట్ ఇండియా కిచెన్%-% లో చేసానంటే అందుకు కారణం ఉంది. అది సమాజానికి అవసరమైన సినిమాగా భావించే నటించాను. అలాంటి పాత్రలొస్తే మాత్రం వదులకోను%-% అని తెలిపింది.

# ఎమర్జెన్సీ విషయంలో నేను చేసిన పెద్ద తప్పు అదే : కంగనా





బాలీవుడ్ క్వీన్, మండి ఎంపీ కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఎమర్జెన్సీ' . 1975-77 నాటి ఎమర్జెన్సీ పరిస్థితుల నేపథ్యంలో తెరకెక్కించిన ఈ సినిమాలో కంగనా రనౌత్.. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాత్రను పోషించింది. ఆమె దర్శకురాలు కూడా. ఎప్పుడో విడుదల కావాల్సిన ఈ చిత్రం.. పలు వివాదాల కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. అయితే, ఎట్టకేలకు తాజాగా ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. జనవరి 17న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో కంగనా రనౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చిత్రం విషయంలో తాను కొన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఎమర్జెన్సీ చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయకుండా ఉండాల్సిందని.. అది తాను చేసిన పెద్ద తప్పు అని వ్యాఖ్యానించారు. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇవ్వడానికి నిరాకరించడం, సినిమా విడుదల ఆలస్యం కావడం వల్ల తాను చాలా బాధపడ్డట్లు తెలిపింది. డైరెక్ట్‌గా ఓటీటీలోకి వెళ్లుంటే మంచి డీల్ దొరికేదని అభిప్రాయపడ్డారు. అప్పుడు సెన్సార్ బాధలు కూడా ఉండేవి కావన్నారు. అంతేకాకుండా ఈ చిత్రానికి దర్శకత్వం వహించాలనుకోవడం తాను చేసిన మొదటితప్పుగా కంగన చెప్పుకొచ్చారు. ఇందిరా గాంధీ మూడు పర్యాయాలు ప్రధానిగా చేశారని.. ఆ సమయంలో ఎన్నో ఘటనలు చేటుచేసుకున్నట్లు గుర్తు చేశారు. గతంలో ఇందిరా గాంధీపై 'కిస్సా కుర్సీ కా' మూవీ వచ్చిందని కంగన తెలిపారు. ఆ చిత్రాన్ని ఎవరూ చూడలేదని.. అందుకు కారణం రిలీజ్ కాకుండానే ఆ చిత్రాన్ని బ్యాన్ చేశారన్నారు. ఆ చిత్రానికి సంబంధించిన ఫైల్స్ కూడా దగ్ధం చేసినట్లు చెప్పారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఇందిరా గాంధీపై ఏ ఒక్కరూ సినిమా తీసే ధైర్యం చేయలేదన్నారు. ఇప్పుడు ఈ సినిమా చూశాకా నేటి తరం వారికి ఇందిరా గాంధీ మూడుసార్లు ప్రధాని ఎలా అయ్యారో తెలుస్తుందని చెప్పుకొచ్చారు.

# సైబర్ క్రైమ్‌లో కంప్లైట్ చేసిన నిధి అగర్వాల్



సినీ తారలు, ప్రముఖులపై ఈ మధ్య సోషల్ మీడియాలో వేధింపులు, బెదిరింపులు తరుచుగా చూస్తున్నాం. ఇటీవల కథానాయిక హనిరోజ్ కూడా సోషల్ మీడియా ద్వారా తనను లైంగిక వేధింపులకు గురిచేస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ జాబితాలో కథానాయిక నిధి అగర్వాల్ కూడా చేరారు. సోషల్ మీడియా ద్వారా తనను ఇబ్బందికి గురిచేస్తూ, వేధిస్తున్న వ్యక్తిపై సైబర్ క్రైమ్‌లో నిధి ఫిర్యాదు చేశారు. సదరు వ్యక్తి తనను చంపేస్తానంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ కూడా పెడుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పాటు తనకు ఇష్టమైన వారిని కూడా లక్ష్యంగా చేసుకుని, బెదిరింపులకు పాల్పడుతున్నట్లుగా నిధి అగర్వాల్ ఈ కంప్లైట్‌లో ప్రస్తావించారు. ఈ బెదిరింపుల వల్ల తాను మానసికంగా ఒత్తిడికి లోనవుతున్నానని, ఆ నిందితుడిపై చర్యలు తీసుకోవాలని నిధి అగర్వాల్ తన ఫిర్యాదులో పేర్కొంది. ప్రస్తుతం సైబర్ క్రైమ్ పోలీసులు ఈమె ఫిర్యాదును తీసుకుని విచారణ చేస్తున్నారు. కాగా, నిధి అగర్వాల్ ప్రస్తుతం కథానాయకుడు ప్రభాస్ సరసన 'రాజాసాబ్' చిత్రంతో పాటు పవన్ కల్యాణ్ సరసన 'హరి హర వీర మల్లు' సినిమాల్లో కథానాయికగా నటిస్తున్నారు. ఈ రెండు చిత్రాలు కూడా పాన్ ఇండియా స్థాయిలో విడుదల

# తిరుపతి విషాదం నేపథ్యంలో 'డాకు మహరాజ్' ప్రీ రిలీజ్ వేడుక రద్దు




నందమూరి బాలకృష్ణ కొత్త సినిమా 'డాకు మహరాజ్' ప్రీ రిలీజ్ వేడుకను నిర్మాణ సంస్థ రద్దు చేసింది. గురువారం అనంతపురంలో ఈవెంట్ ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. తిరుపతిలో తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ జరపడం సరికాదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. పవిత్ర స్థలంలో తొక్కిసలాట జరగడం, ఆరుగురు భక్తులు చనిపోవడం అత్యంత బాధాకరమని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఈ విషాద సమయంలో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను జరపడం సరికాదని భావిస్తున్నట్లు పేర్కొంది. భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని అత్యంత గౌరవంతో డాకు మహరాజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.కాగా, సంక్రాంతి కానుకగా ఈ నెల 12న డాకు మహరాజ్ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే అనంతపురంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించేందుకు నిర్మాణ సంస్థ ఏర్పాట్లు చేసింది. ఏపీ మంత్రి నారా లోకేశ్ ను ముఖ్య అతిథిగా ఆహ్వానించింది. అయితే, తిరుపతిలో భక్తులు చనిపోయిన నేపథ్యంలో ఈవెంట్ ను రద్దు చేసింది.

# పవర్ స్టార్ ఫ్యాన్స్ కి పండగ



పవన్ కళ్యాణ్ పొలిటికల్ గ్రోత్ చూసి సూపర్ హ్యాపీగా ఉన్న ఫ్యాన్స్ సినిమాల పట్ల ఆయన చూపిస్తున్న అనాసక్తి కి కాస్త నిరుత్సాహంలో ఉన్నారు. ఆయన ఎంత స్టార్ పొలిటీషియన్ అయినా సరే తెర మీద పవర్ స్టార్ స్టైల్ ని చూసి తరించాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. ఆయన అసలు సినిమాలు తీయడం మానేస్తే ఎలా ఉంటుందో తెలియదు కానీ ఆల్రెడీ సెట్స్ మీద ఉన్న సినిమాలు ఎప్పుడొస్తాయా అన్న ఎగ్జైట్ మెంట్ మాత్రం ఉంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నాలుగేళ్ల క్రితం మొదలు పెట్టిన హరి హర వీరమల్లు సినిమా ఇంకా పూర్తి కాలేదు. మరో 8 రోజులు పవన్ షూట్ కి వస్తేనే కానీ అది పూర్తి అవ్వదట. మరోపక్క సుజిత్ డైరెక్షన్ లో ఓజీ సినిమా చేస్తున్న పవన్ ఆ మూవీని పూర్తి చేయాల్సి ఉంది. పవర్ స్టార్ ఫ్యాన్స్ ఈ రెండు సినిమాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా ఓజీ సినిమా గ్లింప్స్ తోనే వారెవా అనిపించింది. కలకత్తా బ్యాక్ డ్రాప్ లో సుజిత్ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా సుజిత్ మార్క్ స్టైలిష్ యాక్షన్ ఎంటర్టైనర్ గా రాబోతుంది. ఈ సినిమా అప్డేట్స్ కోసం ఫ్యాన్స్ అంతా ఆసక్తిగా ఉన్నారు. అందుకే సంక్రాంతికి ఓజీ నుంచి ఒక టీజర్ రిలీజ్ చేసేలా ప్లాన్ చేశారు మేకర్స్. ఏంటి ఓజీ టీజర్ వస్తుందా అని ఫ్యాన్స్ సూపర్ జోష్ తెచ్చుకుంటున్నారు. 1:39 నిమిషాల నిడివితో ఓజీ టీజర్ వస్తుందని తెలుస్తుంది. పొంగల్ జోరు మరింత పెంచేలా ఓజీ టీజర్ రాబోతుంది.

# ఉమ్రా యాత్రకు మంత్రి ఫరూక్

## మక్కా, మదీనా ప్రార్థన మందిరాల సందర్శన





అమరావతి జనవరి 9( రిపబ్లిక్ న్యూస్) :
ఆంధ్రప్రదేశ్ న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఉమ్రా యాత్రకు బయలుదేరనున్నారు. ఈనెల 10వ తేదీ శుక్రవారం రాత్రి బయలుదేరి వెళ్లనున్నారు. ఉమ్రా యాత్రలో భాగంగా మక్కా, మదీనా ప్రార్థన మందిరాల సందర్శన అనంతరం 18వ తేదీన మంత్రి ఫరూక్ తిరిగి రానున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్రా యాత్రకు బయలుదేరుతున్న మంత్రి ఫరూక్ ను మైనార్టీ సంక్షేమ శాఖ ముఖ్య అధికారులు, ఇంకా పలువురు ముఖ్యులు అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమ్రా యాత్ర విజయవంతంగా పూర్తి చేసుకొని రావాలని ఆకాంక్షిస్తూ దువా చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం, శాంతి సౌభాగ్యాల కోసం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ఉమ్రా యాత్రలో ప్రార్థిస్తానని పేర్కొన్నారు.

**చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలి.. మంత్రి ఫరూక్**

జీవన మార్గంలో ఏ రంగంలో రాణించాలన్నా , చదువుకోవడం ద్వారానే అది సాధ్యమవుతుందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం అమరావతి లోని తన క్యాంపు కార్యాలయంలో భారతదేశ తొలి ముస్లిం ఉపాధ్యాయురాలిగా, ఆదర్శప్రాయురాలిగా నిలిచిన షేక్ ఫాతిమా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. షేక్ ఫాతిమా చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన అనంతరం మంత్రి ఫరూక్ మాట్లాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే లతో కలిసి షేక్ ఫాతిమా కలిసి పని చేశారని అన్నారు. బాలికా విద్య కోసం అహర్నిశలు కృషిచేసిన భారత తొలి ముస్లిం ఉపాధ్యాయురాలిగా షేక్ ఫాతిమా కార్యాచరణ అమలు లో ఎన్నో ఇబ్బందులకు, భౌతిక దాడులకు కూడా గురైనప్పటికీ తాను అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేసిన ఘనత సొంతం చేసుకుని భావితరాలకు ఆదర్శప్రాయురాలిగా నిలిచిందని అన్నారు. మైనారిటీ వర్గాలు, ప్రజలందరూ చదువుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం,ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. చదువు తోనే తాము అనుకున్న రంగంలో ఉన్నత స్థాయిలోకి చేరేందుకు మార్గం సులభతరం అవుతుందని అన్నారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి , అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని మంత్రి పేర్కొన్నారు. బాలిక విద్య కోసం ఎంతో కృషి చేసిన షేక్ ఫాతిమా సేవలను ప్రభుత్వం 8వ తరగతి పాఠ్యపుస్తకాల్లో ఆమె జీవిత చరిత్రను, సేవలు, పడిన కష్టాలను సవివరంగా పేర్కొంటూ తెలుగు పాఠ్యపుస్తకంలో చేర్చి తగిన గౌరవం కల్పించడం జరిగిందని మంత్రి ఫరూక్ అన్నారు.

**ఉరుసు వేడుకలకు హాజరైన మంత్రి ఫరూక్**

విజయవాడ సమీపంలోని కొండపల్లి గ్రామంలో జరిగిన హాజరత్ సయ్యద్ షా బొఖారి(ర. అ) వారి 428 వ ఉరుసు– ముబారక్ ఉరుసు మహోత్సవం తొలి రోజు కార్యక్రమానికి న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ హాజరయ్యారు. మూడు రోజులపాటు ఉరుసు మహోత్సవాన్ని నిర్వాహకులు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. పురాతన దర్గాను సందర్శించిన మంత్రి ఫరూక్ చాదర్ ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫారూక్ షుబ్లీ, పలువురు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# సాక్షం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





నంద్యాల ప్రతినిధి, జనవరి 09, రిపబ్లిక్ న్యూస్:–
అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లల్లో వయసుకు తగ్గ బరువు, ఎత్తు, ఎత్తుకు తగ్గ బరువు ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ తల్లుల్లో కూడ మంచి అవగాహన తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అంగన్వాడి కార్యకర్తలను ఆదేశించారు. నంద్యాల మండలంలోని కొత్తపల్లి సాక్షం అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. సాక్ష్యం అంగన్వాడి కేంద్రానికి కేటాయించిన ప్రీస్కూల్ మెటీరియల్ లోని 12 రకాల వస్తువులను, అంగన్వాడి కేంద్రంలోని పిల్లల ఎత్తులు, బరువులను చూసి సంబంధిత వివరాలు పొందుపరిచిన లోప పోషణ, గ్రోత్ రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. అలాగే తల్లులకు ఇచ్చే టేక్ హోమ్ రేషన్ లో అందించే న్యూట్రిషన్ కిట్స్, డ్రింకింగ్ వాటర్, ఆర్ఓ ప్లాంట్, పోషణ వాటికలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రీస్కూల్ పిల్లల లో అన్ని రకాల అభివృద్ధిలను పెంపొందించడానికి కృషి చేస్తున్న అంగన్వాడీ కార్యకర్త ఈశ్వరమ్మ టీం సభ్యుల పనితీరును కలెక్టర్ అభినందించారు. ఇంకా అంగన్వాడి కేంద్రానికి కావలసిన సదుపాయాల గురించి అడిగి తెలుసుకుంటూ అవసరమైన సౌకర్యాలను వెంటనే సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ లీలావతిని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణ దశలో వున్న రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పూర్తికానందున సంబంధిత వివరాలను తెలుసుకుంటూ సచివాలయ సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు.
అనంతరం ఎన్ కొత్తపల్లి ఎంపీపీ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేస్తూ మధ్యాహ్న భోజన పథక అమలు, ఉపాధ్యాయ సిబ్బంది తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

# వైకుంఠ ద్వారం కాదు.. వైకుంఠానికే పంపారు

## తిరుపతి ఘటనపై మండిపడ్ పిసిసి చీఫ్ షర్మిల

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్



తిరుపతి,జనవరి 09 (రిపబ్లిక్ న్యూస్):
వైకుంఠ ద్వార దర్శనం కోసం వెళ్తే ఏకంగా వైకుంఠానికే పంపుతున్నారని అంటూ తిరుపతి తొక్కిసలాట ఘటనపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి మండిపడ్డారు. గోవింద నామాలు ప్రతిధ్వనించాల్సిన చోట ఘోరమైన మృత్యుఘోష వినిపించిందన్నారు. లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసి కూడా కనీస ఏర్పాట్లు చేయకపోవడం పాలనా యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనమంటూ వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం, టీటీడీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు చనిపోయిన ఘటనపై నైతిక బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం వహించాలని డిమాండ్ చేశారు. చనిపోయిన కుటుంబాలకు రూ.25 లక్షలు పరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం అన్యాయమన్నారు. ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ప్రకటించాలన్నారు. వారి ఇంట్లో అర్హులు ఉంటే ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఏపీసీసీ పక్షాన ముఖ్యమంత్రి చంద్రబాబుని డిమాండ్ చేస్తున్నామన్నారు. మొన్న లడ్డు కల్తీ.. నేడు తొక్కిసలాట... కోట్లాది హిందువుల ఆరాధ్య దేవుడు, కలియుగ దైవం వెంకన్న క్షేత్రానికి మచ్చ తెచ్చి పెట్టాయన్నారు. తొక్కిసలాట ఘటనపై వెంటనే అత్యున్నత విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని వైఎస్ షర్మిల రెడ్డి పేర్కొన్నారు. కాగా.. వైకుంఠ ద్వార దర్శనం కోసం టీటీడీ ఏర్పాటు చేసిన టోకెన్ కౌంటర్ల వద్ద గత అర్ధరాత్రి తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. మృతుల్లో ఐదుగురు మహిళలు ఉన్నారు. మరికొంతమంది గాయపడగా.. ప్రస్తుతం వారు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.
మృతుల కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మృతుల కుటుంబాలను రాష్ట్ర మంత్రులు పరామర్శించారు. అలాగే ఆస్పత్రులకు వెళ్లి క్షతగ్రాలను పరామర్శించారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ఘటనపై సీరియస్ అయ్యారు. అయితే ఇవేవీ సంఘటనను మరిపించలేవన్నారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు.

# 13 నుంచి సిఎం రేవంత్ విదేశీ పర్యటన

## అనుమతించిన ఎసిబి కోర్టు



హైదరాబాద్,: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు తెలంగాణ ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. జనవరి 13 నుంచి 23 వరకు విదేశీ పర్యటనకు వెళ్లేందుకు కోర్టు అనుమతించింది. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి తన పాస్‌పోర్టును కోర్టుకు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కోర్టును అభ్యర్థించారు. బ్రిస్బేన్, దావోస్, ఆస్ట్రేలియా, సింగపూర్, స్విట్జర్లాండ్ పర్యటనలకు వెళ్లాల్సి ఉందని కోర్టుకు తెలిపారు. ఇందుకోసం ఆరు నెలల పాటు తన పాస్‌పోర్టు ఇవ్వాలని కోరారు. రేవంత్ రెడ్డి అభ్యర్థనను అంగీకరించిన న్యాయస్థానం.. జులై 6లోగా పాస్‌పోర్టును తిరిగి అప్పగించాలని ఆదేశించింది.

# నంది సంస్థల ఆధ్వర్యంలో ఉద్యోగులకు ఉచిత కంటి వైద్య శిబిరం



నంద్యాల జనవరి 9( రిపబ్లిక్ న్యూస్) :పట్టణంలోని బొమ్మల సత్రం నందు గల నంది పైపుల సంస్థ నందు,నంది సంస్థల యాజమాన్యం శాంతిరాం హాస్పిటల్ వారి సహకారంతో గురువారం నంది సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమాన్ని నంది సంస్థల వ్యవస్థాపకులు, మాజీ ఎంపీ ఎస్పీవై రెడ్డి గారి మనవడు సిద్ధార్థ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఉద్యోగులు రామిరెడ్డి, వంశీ ,మహేశ్వర్ రెడ్డి ,కార్తీక్, వెంకట్ ,శివారెడ్డి, రామ్మోహన్, గోపాల్ రెడ్డి , ఉద్యోగస్థులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ వేషాలతో సంక్రాంతి ఉత్సవాలు




నంద్యాల జనవరి 9( రిపబ్లిక్ న్యూస్) : పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ నందు గల శ్రీ సంకల్ప్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి శ్రీ సంకల్ప్ పాఠశాలల ఛైర్మన్ సుధాకర్ వారి సతీమణి రమ్యా రెడ్డి ,, ప్రిన్సిపల్ , బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. మొదటగా లక్ష్మీపూజతో కార్యక్రమం ప్రారంభం అయ్యింది. పొంగలి నైవేద్యం సమర్పణ, చిన్నారులకు భోగి పళ్ళు పోయుట. విద్యార్థుల నృత్యాలు సంక్రాంతి పాటలు, డాన్స్ లు, స్కిట్స్ , గాలి పటాలు ఎగురవేయుట. రంగవల్లుల పోటీలతో పాఠశాల ప్రాంగణమంతా కనువిందు చేసింది. కొందరు చిన్నారులు సాంప్రదాయ దుస్తులతో అలరించగా మరికొందరు చిన్నారులు పంచకట్టు లో కన్నులు మిరుమిట్లు గొలిపించారు " హరిదాసు" , జంగమదేవర,బుడబుక్కల వేషధారణలో విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు. సంక్రాంతి మూడు రోజుల పండుగ భోగి, మకర సంక్రాంతి , కనుమ మూడు రోజుల పండుగను తలపిస్తూ సంబరాలు అంబరాన్ని అంటాయి. విద్యార్థులు గాలిపటాలు ఎగురవేస్తూ ఆనందోత్సవాలతో ముందస్తు సంక్రాంతి సంబరాలు ముగిశాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పాఠశాల యాజమాన్యం వారు ధన్యవాదములు తెలిపారు.

# సంక్రాంతి పండుగకు సొంతళ్లూకు పయనమవుతున్న ప్రజలు...

## బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిట



తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి నెలకొంది. విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వడంతో, ప్రజలు సొంతూళ్లకు పయనమవుతున్నారు. హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి తెలుగు వారు కుటుంబాలతో సొంతూళ్లకు బయల్దేరారు. ఈ నేపథ్యంలో, ఏపీలోని బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. విజయవాడలోనూ ఇవే దృశ్యాలు కనిపించాయి. నగరంలోని నెహ్రూ బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ లో విపరీతమైన రద్దీ నెలకొంది. ముఖ్యంగా, హైదరాబాద్ నుంచి విజయవాడకు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. కోస్తా జిల్లాలకు, ఉత్తరాంధ్రకు వెళ్లేవారు ఎక్కువమంది ఉండడంతో అధికారులు విజయవాడ నుంచి ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించారు. విజయవాడ నుంచి పలు ప్రాంతాలకు 114 అదనపు బస్సు సర్వీసులు ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక బస్సుల్లో ఎలాంటి అదనపు చార్జీలు ఉండవని అధికారులు తెలిపారు. అటు, ప్రయాణికుల తాకిడితో రైల్వే శాఖ కూడా ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది.

# రెస్టారెంట్లలో మిగిలిపోయిన ఆహారం పేదలకు... స్విగ్గీ ప్రత్యేక కార్యక్రమం




జనవరి 09 (రిపబ్లిక్ న్యూస్):
ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ సామాజిక బాధ్యతతో చేపడతున్న కార్యక్రమం పేరు... స్విగ్గీ సర్వ్స్. రెస్టారెంట్లలో నిత్యం ఎంతో ఆహారం మిగిలిపోతుంటుంది. అలా మిగిలిపోయిన ఆహారం వృథా కాకుండా... పేదలకు అందించాలన్న సదుద్దేశంతో స్విగ్గీ నేడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం కోసం స్విగ్గీ... రాబిన్ హుడ్ ఆర్మీ అనే సామాజిక సేవా సంస్థతో చేతులు కలిపింది. దీనిపై స్విగ్గీ సీఈవో రోహిత్ కపూర్ స్పందించారు. స్విగ్గీ సర్వ్స్ కార్యక్రమాన్ని దేశంలోని 33 నగరాల్లో చేపడుతున్నామని చెప్పారు. దీన్ని మరిన్ని నగరాలకు విస్తరిస్తామని తెలిపారు. తమ కార్యాచరణ వల్ల ఆహారం వృథా అవడం అనే సమస్యే ఉండదని, అటు పేదలకు కూడా ప్రయోజనం కలుగుతుందని అన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com